ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం

తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

THURSDAY 9TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 190 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 9 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 190 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వరుస లాభాలకు బ్రేక్

నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు







### బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో

# వాదనలు

## విచారణ నేటికి వాయిదా వేసిన కోర్టు

**సమగ్ర కులగణన..బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు**
**జీవోను కొట్టేయాలని పిటిషనర్ తరపు లాయర్ వాదన**
**తిరస్కరించిన ధర్మాసనం...ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న**
**గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు..అసెంబ్లీ తీర్మానాలపై ఆరా**



హైదరాబాద్,అక్టోబర్8:
బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్తానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం..

మిగతా 2లో..

### బీసీ రిజర్వేషన్ల అంశం పై సీఎం రేవంత్

# అత్యవసర సమీక్ష




హైదరాబాద్,అక్టోబర్8:
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లఅంశం మరలా రాజకీయ వేడి రేపుతోంది. ఈ కేసు హైకోర్టులో తేలకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా చర్చలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, న్యాయ పరంగా మరియు రాజకీ య టపరంగా సరైన వ్యూ హం రూపొందించేందుకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. హైకోర్టు నుంచి అడ్వకేట్ జనరల్ ప్రభుత్వ న్యాయవాదులు, కీలక మంత్రులు తక్షణమే తన నివాసానికి రావాలని సీఎం ఆదేశించారు. రేపు కోర్టులో జరిగే వాదనలు,

మిగతా 2లో..




### ముంబైలో మరో అంతర్జాతీయ

# విమానాశ్రయం

## అత్యాధునిక ఎయిర్‌పోర్టుకు ప్రధాని ప్రారంభం

## రూ.19,650 కోట్లతో అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో నిర్మాణం





ముంబై,అక్టోబర్8:
అత్యాధునిక నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ఫేజ్‌-1 అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో మధ్య పబ్లిక్‌-ప్రైవేట్ భాగస్వామ్యంతో రూ.19,650 కోట్లతో దీనిని నిర్మించారు. దీని వార్షిక ప్రయాణికుల సామర్థ్యం 9 కోట్లు. హెవీ కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండనుంది. ముంబై మెట్రో పాలిటన్ ప్రాంతంలో ఇది రెండో అంతర్జాతీయ విమానాశ్రయం. ఛత్రపతి శివాజీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్‌లో రద్దీని దృష్టిలో పెట్టుకుని బహుళ విమానాశ్రయ

మిగతా 2లో..

### నాదర్‌గుల్‌లో హైడ్రా

# కూల్చివేతలు

## బాధితులకు న్యాయం



హైదరాబాద్,అక్టోబర్8:
రంగారెడ్డి జిల్లా లోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల నాదర్ గుల్‌లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను(వెంచర్) ఇవాళ(బుధవారం) కూల్చివేశారు. ఇక్కడ 1986లో టెలికాం కో - ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఒక వెంచర్‌గా దాదాపు 100 ఎకరాల భూమిలో ప్లాట్లను ఏర్పాటు చేసి, సొసైటీ సభ్యులకు పంపిణీ చేసింది.అయితే, 2016లో ధరణి ద్వారా అక్రమ పాస్‌బుక్కులు సృష్టించి, సొసైటీకి చెందిన భూమిలో మరో నూతన వెంచర్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో

మిగతా 2లో..

### దగ్గు సిరప్‌ల

# మరణ మృదంగం

### మధ్యప్రదేశ్‌లో మరో ముగ్గురు

## చిన్నారుల మృతి

భోపాల్,అక్టోబర్8
:మధ్యప్రదేశ్‌లో దగ్గు సిరప్ మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. 24 గంటల్లో మరో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు మధ్యప్రదేశ్‌లో కాఫ్ సిరప్ మరణాలు 20కి చేరాయి. చింద్వారాలో 17 మంది, పంధుర్నాలో ఒకరు, బేతుల్‌లో ఇద్దరు చనిపోయారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఐదుగురు పిల్లలు ఇప్పటికీ ప్రాణాప్రాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కేసులో దగ్గుమందు సిరప్ కంపెనీ యజమానిని అరెస్టు చేయనున్నారు. ఆయనను పట్టుకునేందుకు

మిగతా 2లో..



# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు

జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బు÷-టటెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరఫు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జానాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ

క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజాసంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు.

శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలలపాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన సభలు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా? ఆర్టికల్ 200ను గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారు. వారు నిర్ణయం తీసుకోకపోవడంతో వ్యవస్థ స్తంభించిపోతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. వారి చర్యల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోతున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల పక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులున్నాయని అభిషేక్ సింగ్ వాదించారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదు. సమగ్ర అధ్యయనం తర్వాతే బీసీ బిల్లు చేశారు, జీవో తెచ్చారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబరు 9పై నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి వాదనలు సమర్పిస్తాం అని సింఘ్వీ కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు గురువారం మధ్యాహ్ననానికి వాయిదా వేసింది.

**మా ఓపికను పరీక్షించొద్దు.. హైకోర్టు హెచ్చరిక..**

పిటిషనర్లను ఉద్దేశించి తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇదే చివరి విచారణ కాదని.. అన్ని అంశాలనూ ప్రస్తావించొద్దని సూచించింది. తమ ఓపికను పరీక్షించకండంటూ పిటిషనర్లను ఉద్దేశించి సున్నితంగా హెచ్చరించింది. గంటలకొద్దీ ఒకే అంశం ప్రస్తావించి, తమ సమయాన్ని వృథా చేయొద్దని చెప్పింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు. జీఓ పై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పిటిషనర్ లాయర్లు ఇన్నిగంటలు వాదనలు వినిపిస్తే.. మాకు అవకాశం వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఫోర్జరీ అనుకుంటున్నారా.. వాస్తవాలు తెలియకుండా పిటిషనర్లు ఎలా మాట్లాడుతారని అన్నారు.

2018లో తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం పాసైన సమయంలో ఈ కసరత్తు జరగలేదని, 2019లో %జుబొ% 10% రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయని అభిషేక్ మను సింఘ్వీ గుర్తు చేశారు. ఫలితంగా మొత్తం రిజర్వేషన్లు 50% దాటి అదనంగా 10 %.. అంటే మొత్తం రిజర్వేషన్ల శాతం 60 శాతానికి చేరుకుందని చెప్పారు. బిల్లు గవర్నర్‌కు పంపి ఆరు నెలలు అవుతోందని, ఆరు నెలల పాటు గవర్నర్ ఈ బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.. అటు తిరస్కరించ లేదు, ఇటు ఆమోదించలేదని అభిషేక్ మను సింఘ్వీ పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్ బిల్లుపై విచారణ వాయిదా..**

బీసీ రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ హైకోర్టు తీర్పును రేపటి(గురువారం)కి వాయిదా వేసింది. రేపు మధ్యాహ్నం 2:15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా?.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిపై అయ్యిందా? అని కూడా ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరింది. ఇదిలా ఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ సముద్రాల రమేశ్, బుట్టెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు.

ఇదిలా ఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం.. 2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరఫు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని.. ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జానాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావించారు.

# తెలుగు రాష్ట్రాల్లో 25 చోట్ల అధికారుల తనిఖీలు

**హైదరాబాద్,అక్టోబర్8:**

తెలుగు రాష్ట్రాల్లో 25 చోట్ల అధికారుల తనిఖీలు ఐటి సోదాల కలకలం సచివాలయం : రాష్ట్ర వ్యాప్తంగా మరో పెద్ద పప్పుల దందా వెలుగులోకి వచ్చింది. సుమారు రూ.300కోట్ల విలువైన పప్పుల వ్యాపారంలో బారీ అవకతవకలు అక్రమ నగదు లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన ఆదాయపు పన్ను మంగళవారం తెల్లవారు జామునే సోదాలు ప్రారంభించింది. విజయవాడ, గుంటూరు, విశాఖపట ్నం, కర్నూలు, హైదరాబాద్ నగరాల్లో ఒకేసారి సోదాలు జరిగాయి. పప్పుల సరఫరా పేరుతో ప్రభుత్వ నిధులను మలచినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. ఐటి శాఖాధికారులు రాష్ట్రంలోని 25 ప్రదేశాల్లో సోదాలు జరిపారు. విశాఖలో హిందూ స్తాన్ ట్రేడర్స్, కర్నూల్లో వికేర్ గ్రూప్, గుంటూరులో మరికొన్ని ప్రముఖ పప్పు ట్రేడింగ్ కంపెనీలు దర్యాప్తు కిందకొచ్చాయి. ఒకేసారి పలు బృందాలు పనిచేయడంతో వ్యాపార వర్గాల్లో తీవ్ర కలకలం నెలకొంది.

గత ప్రభుత్వ హాయాంలో సివిల్ సప్లయిస్ శాఖ నుంచి టెండర్లు పొంది పెద్దమొత్తంలో పప్పులు సరఫరా చేశామని చూపించి వందల కోట్లు బిల్లు వేసుకున్నట్లు తెలిసింది. చెల్లింపులు అయిన తర్వాత పప్పులు అందించడం కొన్ని చోట్ల సరఫరానే నిలిపి వేయడం వంటి అంశాలపై అధికారులు విచారణ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో భారీ క్యాష్ ఉపసంహరణలు దర్యాప్తులో ఐటి అధికారులు 2024 ఎన్నికల ముందు పెద్ద మొత్తం నగదు ఉపసంహరణలు జరిగినట్లు గుర్తించారు. ఈ లావాదేవీల వెనుక రాజకీయ సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో కూడా ఐటి వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఐటి దాడుల తర్వాత సివిల్ సప్లైస్ శాఖలోనూ చురుగ్గా కదలికలు ప్రారంభమయ్యాయి. ఏఏ టెండర్లు ఎవరికిచ్చారు? చెల్లింపులు ఎప్పుడు జరిగాయి. ? అనే వివరాలను అధికారులు తేలుస్తున్నారు.

రాజకీయ వర్గాల్లో చర్చ

ఈ దాడులతో రెండు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఎవరి అనుమతితో ఈ టెండర్లు కుదిరాయి? ఎవరి మార్గదర్శకత్వంలో చెల్లింపులు జరిగాయి అనేప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పలు కంపెనీలు పన్ను ఎగవేత, బోగస్ సరఫరా, హవాలా లావాదే వీల్లో నిమగ్నమైనట్లు ఆధారాలు లభించాయి. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తాం అన్నారు.

## ముంబైలో మరో అంతర్జాతీయ

# విమానాశ్రయం





వ్యవస్థ ద్వారా గ్లోబల్ సిటీస్‌లో ముంబై ప్రతిష్టను మరింత పెంచే లక్ష్యంతో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. కాగా, ముంబై మెట్రో లైన్-3కి చెందిన ఫేజ్ 2బిను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. అచార్య అత్రే చౌక్ (ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినల్ దగ్గర) నుంచి కఫే పెరేడ్ వరకూ ప్రయాణం సాగించే ఈ నిర్మాణానికి రూ.12,200 కోట్లు ఖర్చు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ముంబై వన్ యాప్‌ను కూడా ప్రారంభించారు. తద్వారా ప్రయాణికుల పలు ప్రయోజనాలు పొందవచ్చు. నైపుణ్యం, ఉపాధి, వ్యవస్థాపకత, ఆవిష్కరణ శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో షార్ట్-టర్మ్-ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే ముంబయి ఎయిర్‌పోర్టు పై భారాన్ని తగ్గించేందుకు గాను ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. సరికొత్త ఆకారంతోపాటు లగ్జరీ సదుపాయాలతో భవిష్యత్తు తరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించారు. ముంబయితోపాటు పుణె, కొంకణ్ ప్రాంతాలకు వాణిజ్య, పర్యాటకానికి మరింత ఊతం ఇస్తుందని అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముంబయి దక్షిణానికి 37 కి.మీ దూరంలో ఉన్న ఉల్వేలో ఈ విమానాశ్రయం నిర్మించారు. పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ ప్రాజెక్టును చేపట్టారు. రూ.19,650 కోట్లతో ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేశారు. ప్రస్తుతం ఒక టెర్మినల్ అందుబాటులోకి రాగా... ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి నాలుగు టెర్మినళ్లు ఉండనున్నాయి. 1160 హెక్టార్లలో ఈ విమానాశ్రయం విస్తరించి ఉంది. రన్‌వే పొడవు 3700 మీటర్లు. ఇలాంటివి రెండు రన్‌వేలు ఉన్నాయి. లోటస్ ఆకారంలో ఉన్న ఈ విమానాశ్రయం.. భవిష్యత్తు తరాల ఆలోచనలకు అనుగుణంగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ డిజైన్‌కు బ్రిటిష్ అర్కిటెక్చరల్ సంస్థ జహా హదీద్ రూపకల్పన చేసింది. ప్రారంభంలో ఏటా 2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించనుండగా.. ప్రాజెక్టు మొత్తం పూర్తయితే ఏడాదికి 9 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉంటుందని అంచనా. ప్రస్తుత వార్షిక కార్గో సామర్థ్యం 0.5 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండగా.. రానున్న రోజుల్లో 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు కార్గో సేవలు అందించేలా నిర్మిస్తున్నారు. ప్రముఖుల కోసం లాంజ్‌లు, చిన్నారుల కోసం ప్రత్యేక జోన్లు, డిజిటల్ తెరలు, ప్రయాణికుల స్వల్పకాలిక విడిది కోసం ఎయిర్‌పోర్టులోపల ఓ హోటల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో సిఎం ఫడ్నవీస్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్‌లో హైడ్రా

# కూల్చివేతలు

దాదాపు 23 ఇంటి నిర్మాణ అనుమతులని అక్రమంగా పొందారు. ఈ అక్రమాలను గమనించిన అసలైన ప్లాట్ యజమానులు కలెక్టర్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితులు హైడ్రా ఆశ్రయం తీసుకున్నారు. ఈ విషయంపై హైడ్రా అధికారులు సమగ్ర విచారణ జరిపి, అక్రమంగా మంజూరైన పర్మిషన్లను రద్దు చేశారు. అనంతరం అసలైన యజమానులకు వారి ప్లాట్లను తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఇతర అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. వారికి న్యాయం జరగడంపై బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైడ్రా అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

## ఛలో బస్‌భవన్ పేరుతో

# రాజకీయ కుట్ర

ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మాజీ సీఎం కేసీఆర్ కనీసం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన ఇవాళ(బుధవారం) గాంధీ భవన్‌లో మాట్లాడారు..

ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ బకాయిలను తాము కడుతున్నామని చెప్పుకొచ్చారు.

కేసీఆర్ ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని పూర్తిగా ధ్వంసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం కొంత ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా కార్యాచరణ తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. రేపు(గురువారం) బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# సహచర మంత్రులు బాధ్యతాయుతంగా మాట్లాడండి

**హైదరాబాద్,అక్టోబర్8:**

తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. ఈరోజు ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు.

మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు పీసీసీ చీఫ్. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

పార్టీ లైన్ దాటను: లక్ష్మణ్

పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడిందన్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశం ఇచ్చారని... పార్టీ లైన్ దాటే వ్యక్తిని కానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

# దగ్గు సిరప్‌ల మరణ మృదంగం

రెండు బృందాలు చెన్నై, కాంచిపురం చేరుకున్నాయి. దురదృష్టకర ఘటనలో 20 మంది పిల్లల ప్రాణాలు కోల్పోయారని మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి రాజేంద్ర శుక్లా పేర్కొన్నారు.

నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న ఉన్న పిల్లలకు దగ్గు సిరప్ ఇవ్వకుండా భారత ప్రభుత్వం, ఐసీఎంఆర్‌సీ అడ్వైజరీని పాటించాలని శుక్లా కోరారు. శుక్లా నిన్న నాగ్‌పూర్‌ను సందర్శించారు. ఐదుగురు పిల్లలు ఆసుపత్రిలో ఉన్నారని.. వారి కుటుంబాలను కలుసుకున్నట్లు చెప్పారు. పిల్లలను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ ప్రవీణ్ సోనితో సహా కొంతమంది ప్రైవేట్ వైద్యులు పిల్లలకు కోల్డ్రిఫ్ సిరప్ సిఫారసు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సిరప్ ఇచ్చిన కొద్ది గంటల్లోనే పిల్లల్లో కిడ్నీలు దెబ్బతినడం ప్రారంభించాయి. వారి పరిస్థితి క్షీణించి చనిపోయారు. సిరప్‌లో విషపూరిత రసాయనాలు ఉన్నాయని, అవి శరీరంలోకి ప్రవేశించిన తర్వాత కిడ్నీలను దెబ్బతీస్తున్నాయని వైద్య పరీక్షల్లో తేలింది. అందుకే చాలా మంది పిల్లలు కిడ్నీ వైఫల్యంతో మరణించారని.. మరణాల సంఖ్య పెరగడంతో చింద్వారా జిల్లా యంత్రాంగం చర్యలను ముమ్మరం చేసింది. అదనపు కలెక్టర్ ధీరేంద్ర సింగ్ ఇప్పటివరకు 16 మంది చనిపోయారన్నారు. తీవ్రమైన ఆరోగ్య అత్యవసర పరిస్థితి అని, దీన్ని నివారించేందుకు అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఐదు మెడికల్ స్టోర్లను మూసివేసి, అనుమానిత సిరప్ నమూనాలను ల్యాబ్ పరీక్ష కోసం అధికారులు పంపారు. పిల్లలకు ఎలాంటి దగ్గు సిరప్ ఇవ్వకుండా చూడాలంటూ అవగాహన కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా.. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించింది. ఇంతలో దర్యాప్తు పూర్తి పారదర్శకతతో జరుగుతోందని, దోషులను వదిలిపెట్టబోమని బీజేపీ పేర్కొంది.

## బీసీ రిజర్వేషన్ల అంశం పై సీఎం రేవంత్

# అత్యవసర సమీక్ష

సాధ్యమైన తీర్పు, మరియు ప్రభుత్వ తరపున సమర్పించాల్సిన వాదనలపై ఈ సమావేశంలో విస్తృత చర్చ జరగనుంది.

ఇక విచారణ వాయిదా పడటంతో, రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా న్యాయపరమైన క్లారిటీ కోసం కదిలింది. బీసీ రిజర్వేషన్ల సమస్య పరిష్కారం కానందున స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న దానిపై న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతోంది. ఎన్నికల ప్రక్రియ ఆలస్యం అయితే పాలనాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. హైకోర్టు తీర్పు ఆధారంగా మాత్రమే రిజర్వేషన్ల తుది రూపు నిర్ణయించగలమని వర్గాలు చెబుతున్నాయి.

మరోవైపు హైకోర్టు ప్రాంగణంలోనే మంత్రుల బృందం అడ్వకేట్ జనరల్‌తో సమావేశమై పరిస్థితిని అంచనా వేసింది. కోర్టు సూచనలు, న్యాయపరమైన లోపాలు, బీసీ రిజర్వేషన్ల శాతం సవరణ వంటి అంశాలపై ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ నేతృత్వంలో జరుగుతున్న ఈ చర్చలు రాష్ట్ర రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముంది. బీసీ వర్గాలకు అన్యాయం జరగకుండా చూడడం, అదే సమయంలో కోర్టు ఆదేశాలను గౌరవించడం ఈ రెండింటి మధ్య సమతౌల్యం సాధించడం ప్రభుత్వానికి కీలక సవాలుగా మారింది.

# 2025-27 రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ

## ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -08 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు రూ. 3,00,000/- (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాల కైన చేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు,లేదా పాన్ కార్డు విధ్య ప్రమాణీకరణలు,కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ధరకాస్తు (గౌడ/ఎస్.సి) కలిగి ఉండాలని తెలిపారు. రెండేళ్ల కాలానికి లైసెన్సులు 01-12-2025 నుంచి 30-11-2027 వరకు అమలులో ఉంటాయి. దరఖాస్తులు 26-09-2025 నుండి 18-10-2025 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి. మద్యం షాపు దక్కించుకున్న వ్యక్తి 15/11/2025 వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందించాలని, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం, ఎల్.ఐ.సి. భవనం ఎదురుగా, పెద్దపల్లి వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు.వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://tgbcl.telangana.gov.in/ts/index.php/site/login ను లేదా వివరాలకు డి.పి.ఈ.వో....8712658814,ఎస్.హెచ్.ఓ పెద్దపల్లి...8712658817,ఎస్.హెచ్.ఓ రామగుండం...8712658818,ఎస్.హెచ్.ఓ సుల్తానాబాద్...8712658819,ఎస్.హెచ్.ఓ మంథని...8712658820 నెంబర్లలోసంప్రదించాలని, కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని, తమ దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా సమర్పించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ముర్మూర్ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ సమావేశం కీసర తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బిక్షపతి, కోశాధికారి ఎం రామాచారి హాజరై ప్రసంగించారు. గత పది సంవత్సరాలకు పైగా పని చేస్తున్న మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించే వేతనాలు కుటుంబాలకు ఏమాత్రం సరిపోవడం లేదని, తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో నెంబర్ 60 ప్రకారంగా అన్ స్కిల్డ్ కార్మికులకు రూపాయలు 15600 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఏళ్ల తరబడి జీవోలు సవరించడం లేదని పదివేల రూపాయలతో కార్మికుల కుటుంబాలు ఇలా బతుకుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుని కుటుంబం బ్రతకాలంటే కనీసం గా రూపాయలు 26000/ నిర్ణయించి జీవోలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రతినెల 7వ తారీఖు లోపు వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని జిల్లా కోశాధికారి ఎం రామాచారి ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. గౌరవ అధ్యక్షులుగా ఆదారి నర్సింగారావు, కార్యనిర్వాహ అధ్యక్షులుగా ఎం రామాచారి, అధ్యక్షులుగా కీసరి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బరిగెల నరేష్ కోశాధికారి పేసరి నగేష్, ఉపాధ్యక్షులుగా జంపాల సాగర్, బండారి వెంకటేష్, కార్యదర్శులుగా అరకల ఓదెలు ,మాణిక్య్ మహేష్, మరియు కమిటీ సభ్యులు 6 గురుని ఎన్నుకోవడం అయినది. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ కమిటీ పనిచేస్తుందని అన్నారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి, కోశాధికారి ఎం రామాచారి, పాల్గొన్నారు.



# సోదర భావంతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చెప్పిన క్షమాపణను స్వాగతిస్తున్నాం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ దివ్యాంగుల శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ పై కుల వివక్షతో అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ క్షమాపణ చెప్పడాన్నిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్వాగతించింది. బుధవారం గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగాల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఇది దళిత అనగారిన వర్గాల బహుజనుల ఐక్యతగా భావిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపెల్లి సతీష్ అన్నారు, భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు చోటు చేసుకోవద్దన్నారు, సహచర మంత్రి పట్ల మాట్లాడేటప్పుడు గౌరవప్రదమైన మంత్రి పదవిలో ఉండి పొన్నం ప్రభాకర్ గౌడ్,మాట్లాడడం సరైన కాదన్నారు, ఈ దేశంలో ఉన్న దళిత బహుజన అనగారే వర్గాలు అందరు కూడా స్నేహభావం సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్నారని ఆ సంస్కృతిని అలాగే కొనసాగించాలన్నారు ఆ సంస్కృతిని అలాగే కొనసాగించాలన్నారు



ఈ కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకూస్, గద్దల శశిభూషణ్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, రామగుండం మున్సిపల్ కో కన్వీనర్ పంజా అశోక్, నాయకులు పెరిక రవి, స్వామీల్, అంబాల రాజకుమార్ కొంకటి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికులు అంటే అంత అలుసా?

### లాభాల వాటా చెల్లించడానికి ఇంతగా ఆలస్యం ఎందుకు
### చైర్మన్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డివిజన్ స్థాయి అధికారులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ప్రకటించిన లాభాల్లో వాటా కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణం ఇవ్వాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్ జీవన్ పర్సనల్ మేనేజర్ కి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఆర్భాటంగా ప్రకటించిన లాభాల వాటా 5500 నేటికీ కాంట్రాక్ట్ కార్మికులకు అందలేదు. ఆర్ జీవన్ సి ఎస్ పి రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే లాభాల వాటా చెల్లించాలని కోరుతూ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూలి కాంట్రాక్టు కార్మికులు అంటే సింగరేణి యాజమాన్యం అత్యంత చులకనగా చూస్తున్న పరిస్థితి ఉన్నది. 800 కోట్లకు పైగా లాభాల వాటాను పర్మినెంట్ కార్మికులకు గత నెల 30వ తేదీన చెల్లించి, కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 15 కోట్లకు పైగా ఇవ్వడంలో మాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. దసరా సందర్భంగా వస్త్రాయనకున్న లాభాల వాటా నేటికీ అందకపోవడం సింగరేణి యాజమాన్యం డివిజన్ స్థాయి అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నది. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను అవమానపరుస్తుంది. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన 5500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.



## వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ – 08(అక్షరం న్యూస్ )**



మూత్ర పిండాల వ్యాధి, లివర్ సమస్య తో బాధపడుతున్న వ్యక్తి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందడేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు వివరాల్లోకి వెళితే.. ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్మెట రాజయ్య లివర్, మూత్ర పిండాల వ్యాధి తో ప్రతిమ ఆసుపత్రి చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజయ్య కు ముగ్గురు ఆడపిల్లలు. కడు పేదవారు కావడం వైద్య ఖర్చులు కు లేక పోవడం తో వారి యొక్క పరిస్థితిని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెట రామయ్యలు వారి పరిస్థితి ని గూడెం గ్రామం కు చెందిన చిట్నేని మాధవి వేంకటేశ్వర్ రావు దంపతుల దృష్టికి తీసుకెళ్లడం తో మంచి మనసుతో వైద్య ఖర్చులకోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసారు.ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ సామాజిక స్ఫూర్తితో నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఏ అవసరం వచ్చిన నిత్యం వారు అందుబాటులో ఉంటూ ఆర్థిక సాయం అందచేస్తున్నారని తెలియజేశారు. రాజయ్య కుటుంబం కు ఆర్థిక స్తోమత సరిపోవడం లేదని అందుకే మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందచేసానని తెలిపారు.

బాధిత కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్ రావు దంపతులకు వారికి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఎన్టిపిసి రామగుండం డీవిఎం ప్లాంట్ పి టి ఎరియా లో పనిచేస్తూ ఆగస్టు 1న మరణించిన కాంట్రాక్టు కార్మికుడు నరిశెట్టి శ్రీకాంత్ కుటుంబానికి బుధవారం ఆర్థిక సాయం చేశారు. నష్టపరిహారంగా ఇచ్చే ఒప్పందంలో భాగంగా గతంలో 3 లక్షల 50 వేల రూపాయలను అతని కుటుంబానికి చెల్లించడం జరిగిందని, మిగతా దబ్బులు 4 లక్షల రూపాయల చెక్కును కాంట్రాక్టు వెల్ఫేర్ మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్టిపిసి టిటిఎస్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ ఆఫీసులో బుధవారం కార్మికుని భార్యకు అందించడం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాసాని శంకర్, ఏ రమేష్, చిలుక శంకర్, జమీల్, ఈ భూమయ్య, ఆర్ రాజమల్లయ్య, కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ నుండి గణేష్ పాల్గొన్నారు



# రామగుండం రైల్వే స్టేషన్ 2,3 ఫ్లాట్ ఫార్మ్ టాయిలెట్స్ నిర్మించండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం రైల్వే స్టేషన్ కి ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇట్టి పాండే, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సిపాలి రామగుండం రైల్వే స్టేషన్ ను బుధవారం సందర్శించారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు.అనంతరం ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కి పూల బొకేను అందించి మరియు పలు సమస్యలు పైన మెమోరాండాన్ని అందించి అనగా నెంబర్ 2 & 3 ప్లాట్ఫారం పైన టాయిలెట్స్ నిర్మించాలని వినతి పత్రాన్ని అందించారు అనమన శ్రీనివాస్ జీఎస్ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే యూజర్స్ కమిటీ మెంబర్ మరియు లక్ష్మణ్. మంచర్ల వినోద్ పాల సురేష్ దండగుల రమేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు రహీం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐ పై దాడి అమానుషం

### సమతా సైనిక దళ రాష్ట్ర నాయకుడు మార్వల్ దుర్గం నగేష్



**జ్యోతి నగర్ ఎన్టీపీసీ, అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి అమానుషమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్వల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ. భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే విధంగా సీజేఐగాయ్ పై చేసిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితుడైన న్యాయవాది రాకేష్ కిషోర్ ను బహిరంగంగా ఉరితీయాలని సమతా సైనిక దళ్ డిమాండ్ చేస్తోందన్నారు.సనాతన హిందూ ధర్మం పేరుతో మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టుప్రాంగణంలోనే సీజేఐ గవాయ్పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని, దేశప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపైజరిగిన దాడి అని తెలిపారు. ఈ ఘటన వెనుకహిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగాకనిపిస్తోందని సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే బీజేపీకిసిగ్గుచేటని తెలిపారు. జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని, ఇది ఆరెస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అన్నారు. ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ పైన మాత్రమే కాదు, భారతదేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే అని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు. జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారని, ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా తాము భావిస్తున్నామన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆరెస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆరెస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు

# రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు గాయత్రి విద్యార్థులు ఎంపిక

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 08 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 న తేదీ రోజున జరిగిన జూనియర్ నెట్ బాల్ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు కే. తనీష్ (9వ తరగతి), జి. సాయి చరణ్ రెడ్డి,ఈ. జశ్వంత్ రావు (8వ తరగతి) సత్తా చాటారు ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల ను అభినందించి క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇప్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజినీదేవి ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు



# బంగారం ధరల దూకుడు





## రోజురోజుకు సరికొత్త రికార్డు

## తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక

హైదరాబాద్,అక్టోబర్8: ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. పండగ సీజన్‌లో వ్యాపారాలు తగ్గడంతో ఆభరణ వ్యాపారులు సైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# అమెరికా వెళ్లేందుకు జంకు

## ట్రంప్ చర్యలతో చాలామంది వెనకడుగు

## తగ్గిన విద్యార్థి వీసాలా జారీ



వాషింగ్టన్,అక్టోబర్8: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విద్యార్థి వీసాలపై విధించిన కఠిన ఆంక్షలతో.. వీ
తగ్గుదలలో భారతీయ విద్యార్థులే అగ్రస్థానంలో ఉన్నట్లు నివేదిక తెలిపింది. బెదిరింపు విధానాలు, ఆం
మధ్య అమెరికా వెళ్లేందుకు భారీతీయ విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఈయేడు అమె
వెళ్లాలనుకున్న వారు తగ్గారు. ఆగస్టులో అమెరికా సుమారు ఐదోవంతు తక్కువ విద్యార్థి వీసాలు
చేసిందని, దీంతో భారతీయ విద్యార్థుల సంఖ్య పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేన్ విడు
చేసిన నివేదికలో పేర్కొంది. అమెరికా యూనివర్శిటీల్లో విద్యాసంవత్సర ప్రారంభ నెల అయిన ఆగస్
3,13,138 విద్యార్థి వీసాలను జారీ చేసింది. ఇది 2024 ఆగస్టుతో పోలిస్తే 19.1శాతం తగ్గి
వెల్లడించింది. గతేడాది అమెరికాకు వెళ్లిన విద్యార్థుల్లో భారతీయ విద్యార్థులు అగ్రస్థానంలో ఉన్న సం
తెలిసిందే. గతేడాది కన్నా 44.5శాతం తక్కువ విద్యార్థి వీసాలు జారీ అయ్యాయి. అదే సమయంలో
విద్యార్థులకు 84,647 వీసాలను జారీ చేసింది. ఇది భారతీయ విద్యార్థులకు జారీ చేసిన వీసా సంఖ్య క
రెట్టింపు కంటే ఎక్కుగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అయితే ఈనివేదిక అమెరికాలో విధ్యనభ్యసిస్తున్న మొ
అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను ప్రతిబింబించదు. వీరిలో చాలా మది గతంలో జారీ చేసిన వీసాల
నివసిస్తున్నారు. తాజా గణాంకాలు అనేక ముస్లిం దేశాల నుండి విద్యార్థి వీసాలలో గణనీయ మైన తగ్గ
నమోదైనట్లు నివేదిక తెలిపింది. ఇరాన్ నుండి ప్రవేశాలు 86శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షు
రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ట్రంప్ శరణార్థులు, వీసాల జారీపై ఆంక్షలు విధించారు. జూ
విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో విద్యార్థి వీసాల ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశ
దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించాలని రాయబార కార్యాలయాలకు
ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఐటి నిపుణుల కోసం జారీ చేసే హెచ్1బి వీసాల రుసుమును కు
ట్రంప్ భారీగా పెంచారు. ఈ క్రమంలో అమెఇరాకా అంత సులువు కాదన్న భావనలో భారతీయ విద్యార
ఉన్నారు.

# పాక్ నయవంచక విధానాలు !



ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు చాబహార్‌ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్‌కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అందించవచ్చు. ఈ చర్యల ద్వారా పాకిస్తాన్తన రక్షణ ఒప్పందాలను మెరుగు పరుచుకోవచ్చు. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుంది. భారత్‌తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ చర్యలు ఇరాన్‌కు కూడా ప్రమాదకరమే. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుంది. అమెరికా, పాక్ బంధంపై భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ట్రంప్ ఇప్పుడు భారత్‌ను ఇబ్బంది పెట్టే ఏ చర్యను కూడా వదలడం లేదు. నిజానికి పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించింది. బలూచిస్తాన్‌లో గ్వాదర్ పోర్టును నిర్మించింది. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్
పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కలిసి పస్నీ ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైంది. ఇది భారత్ ఇరాన్‌లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉంది. చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోంది. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదను అమెరికాకు తరలించవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు.

ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్‌వేగా మారుతుంది. సెప్టెంబర్ 8న పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్స్‌తో 500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్‌మెంట్‌ను మిస్సోరీకి చెందిన జా స్ట్రాటజిక్ మెటల్స్‌కి ఎగుమతి చేసింది. అమెరికాను మచ్చిక చేసుకుని భారత్‌పై పగతీర్చుకోవడానికి పాక్ వెనకాడకపోవచ్చు. ఆ దేశ రక్షణమంత్రి, ఆర్మీ చీఫ్‌లు అడపాదడపా చేస్తున్న వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిందే.

# భారత్‌తో యుద్ధ ప్రమాదం తొలగిపోలేదు

## అలాంటిది వస్తే ఈసారి మాదే పైచేయి

## పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



లాహోర్,అక్టోబర్8: ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్భాలు మా
ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్‌తో మళ్లీ యుద్ధం జ
అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలిత
సాధిస్తామంటూ బీరాలు పలికారు.పాక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ
చేశారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యు
అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలిత
సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భా
ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపు
పాల్పడ్డారు.ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. 'భారత్ పూర్తి సన్నద్ధ
ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపట
ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట
వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితుల
ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. పూర్తి సన్నద్ధంగా ఉండండి. దే
వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.

# భారత్ నిర్ణయాలను శాసించలేం

## ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం

## రష్యా చమురు కొనుగోళ్లే భారత్ ఆర్థికి వృద్ధికి కారణం కాదు

## ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ వెల్లడి

న్యూయార్క్,అక్టోబర్8: అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలన ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు. ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం అని గ్రీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది. మేం వారికి విక్రయించే దానికంటే.. భారత్ మాకు అమ్మేవే ఎక్కువ. అయితే, రష్యా చమురును కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌పై యుద్ధానికి పుతిన్‌కు న్యూఢిల్లీ వనరులను అందించినట్లవుతోంది. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చింది. అయితే, టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ఆ దేశం గొప్ప డీల్ చేసుకుంటోందని గ్రీర్ వెల్లడించారు. దీనిని బట్టి మెల్లగా వాస్తవాలను ట్రంప్ బృందం గుర్తిస్తోందని తెలుస్తోంది.



## కాలిఫోర్నియాలో దీపవాళి సెలవు

## ప్రకటన చేసిన గవర్నర్

శానిఫ్రాన్సిస్కో,అక్టోబర్8: భారత్‌లో జరిగే అతిముఖ్యమైన పండగల్లో దీపావళికి ప్రత్యేకత ఉంది. దీపా
మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ప్రాచుర్యం పొందింది. అగ్రరాజ్యం అమెరికాలోనూ
ఘనంగా నిర్వహిస్తారు. తాజాగా కాలిఫోర్నియా ఈ పండగను అధికారిక సెలవు రోజుగా ప్రకటించి
కాలిఫోర్నియా గవర్నర్ న్యూసమ్ ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పండగను అమెరిక
సెలవు రోజుగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లు తీసుకొచ్చిన సం
తెలిసిందే. ఇప్పుడు దాన్ని కాలిఫోర్నియా స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది. అసెంబ్లీ సభ్యుడు ఆష్ క
ప్రవేశపెట్టిన బిల్లుపై తాను సంతకం చేశానని న్యూసమ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై గతంలో క
మాట్లాడుతూ.. 'కాలిఫోర్నియాలో అత్యధికంగా భారతీయ అమెరికన్లు ఉన్నారు. ఈ పండుగ రో
అధికారికంగా సెలవుగా ప్రకటిస్తే అది లక్షలాది మంది కాలిఫోర్నియా ప్రజల్లో సంతోషాలు నింపుతు
సద్భావన, శాంతి, ఉమ్మడి భావన అనే సందేశాలతో సమాజాన్ని ఈ పండగ ఒకచోట చేర్చుతుంది'
ఆయన పేర్కొన్నారు. కాగా.. పెన్సిల్వేనియా, న్యూయార్క్‌లు ఇప్పటికే దీపావళికి అధికారికంగా ఇలా
గుర్తింపును ఇచ్చాయి. తాజాగా భారతీయ పర్వదినానికి ఈ రకమైన గుర్తింపు ఇచ్చిన మూడో రాష్ట్ర
కాలిఫోర్నియా నిలిచింది. ఈ నిర్ణయంతో ఇక్కడి ఎన్నారైలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యదర్శిగా మొలుమూరి రమేష్



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)
తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు బెల్లపు దుర్గారావు అధ్యక్షతన,ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన మొలుమూరి రమేష్ ని తెలంగాణ బీసీ ఫెడరేషన్ సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మొలుమూరి రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన బీసీ కులాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు కి కృతజ్ఞతలు తెలిపారు

## చొప్పదండి టీటీడీ కళ్యాణ మంటపం ఆవరణలో వెంకటేశ్వర ఆలయం నిర్మాణం కొరకు వినతి

- **టీటీడీ ఎల్ఏసీ హిమాయత్ నగర్ టీటీడీ చైర్మన్ శంకర్ గౌడ్ కి వినతి పత్రం అందజేసిన శివారెడ్డి చల్లా**




చొప్పదండి / కరీంనగర్,అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)
చొప్పదండి టీటీడీ తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణం కై టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ హిమాయత్ నగర్ టిటిడి చైర్మన్ నేమూరి శంకర్ గౌడ్ ని కలిసి , చొప్పదండి పట్టణంలో గల టిటిడి కళ్యాణ మండపం లో కాంటాక్ట్ మార్చి స్థానికులకు ఆ కాంట్రాక్ట్ అందజేయాలని కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ వెంకటేశ్వర ఆలయం నిర్మాణం జరపాలని చైర్మన్ నేమూరి శంకర్ గౌడ్ ని ఉమ్మడి కరీంనగర్ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి కోరి వినతి పత్రం అందజేశారు.దానికి సానుకూలంగా శంకర్ గౌడ్ పూర్తి వివరాలు సేకరించి సానుకూల నిర్ణయం తీసుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన భద్రాచలం శాసన సభ్యులు తెల్లం.వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /8 అక్టోబర్/ అక్షరం న్యూస్:
కొత్తగూడెం నియోజకవర్గం, పాల్వంచలోని పెద్దమ్మతల్లి గుడి వద్ద జంగిలి.సవీన్ –స్పందన దంపతుల కుమార్తె అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారి కశ్విని ని ఆశీర్వదించిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం.వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు, వీరితో పాటుగాఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, సెక్రటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్, బొల్లి.వెంకటరాజు,రామకృష్ణ యాదవ్,అన్యం.సత్యాలు,మొగిలి. కనకరాజు,సాంబ,హుస్సేన్,మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన నాయకుని జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 08
జనగామ జిల్లా యువజన నాయకులు లోనే శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం రాంబాబు యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈవేడుకలలో జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ బందకుమార్,మాజీ ఎంపీటీసీ కుమార్ యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్,శాగ శీను, రొయ్యల భాస్కర్, బొమ్మెన భరత్ గౌడ్, ఎండీ హర్షద్, కుమార్ పాల్గొన్నారు.

# దళిత మంత్రిని విమర్శించిన పొన్నం ప్రభాకర్ ఖబర్దార్

- **దళితులు అంటే నీకు ఇంత చిన్న చూపా పొన్నం ప్రభాకర్**



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 08 (అక్షరం న్యూస్)
భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి. దళిత కులంలో పుట్టి రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన సాటి మంత్రి పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చొప్పదండి అంబేద్కర్ సంఘం వారు పత్రికా ప్రకటన లో తెలిపారు.కుల,జాతి అహంకారం తో ఒక మంత్రి హెూదాలో ఉండి .మరో మంత్రి పై అహంకారం అసభ్య పదజాలంతో మాట్లాడిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని చొప్పదండి మండలం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం – పట్టణ శాఖ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్,మండల అధ్యక్షులు కదారి గంగరాజు డిమాండ్ చేశారు. ఒకపక్క సమానత్వం అంటూ వేదికలపై ప్రసంగాలు చేస్తూ ఆదర్శంగా అని చెప్పుకొంటున్న పొన్నం దళిత మంత్రి అనే వివక్షతో దున్నపోతు అని,వాడు వీడు అనే అహంకారంతో చేసిన వాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల ద్వారా లేఖలు వ్రాసి వెంటనే తన (మంత్రి పదవికి రాజీనామా చేయాలని) డిమాండ్ చేస్తామని హెచ్చరించారు. కుల బావన మత అహంకారము తో ఎంత పెద్ద హెూదాలో ఉన్న వారైనా సరే దళితులను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. అలాగే సుప్రీంకోర్టు చిప్ జస్టిస్ భూషణ్ గవాయ్ అడ్వకేట్ రాకేష్ కిషోర్ బూతు తో దాడి చేసిన దాని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఆయన పైన సుప్రీంకోర్టు బార్ కాన్సిల్ నుండి శాశ్వతం తొలగించాలని డిమాండ్ చేస్తున్నమని,.ఇలాంటి చర్యలు భవిషత్తు లో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ గారు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్ మాజీ కౌన్సిలర్, మాజీ ఎంపీటీసీ తోడేటి రత్నం,,రిటైడ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య , కదారి రాజలింగం, మాచర్ల ఓదయ్య , కొలపురి ప్రభాకర్ , కొత్తూరి నరేందర్ ,కల్లేపెల్లి ప్రశాంత్ ,వడ్లూరి రవి కళ్యాణ్ , పెద్దెల్లి అనిల్ , గసికంటి మహేష్ , ఈదునూరి రామ రావు ,వడ్లూరి శశి కుమార్ , అనంతుల నరేష్ , ఏలగుర్తి రాకేష్ ,పోగుల రాజు ,కల్లేపెల్లి రీషి ,గజ్జెల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామ రైతులు వడ్లు ఆరబెట్టుకోవడానికి రెండవ “బైపాస్ రోడ్డు” కేటాయించాలి

- **జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న విలీన గ్రామల మాజీ కౌన్సిలర్లు**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 8 (అక్షరం న్యూస్)
సిరిసిల్ల పట్టణ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలకు చెందిన రైతులకు వడ్లు ఆరబెట్టుకోవడానికి రెండవ బైపాస్ లోని ఒక సైడు రోడ్డు వెంకటాపురం నుండి రగుడు వరకు కేటాయించాలని విలీన గ్రామాల మాజీ కౌన్సిలర్లు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలీన గ్రామాలైన చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూర్, సర్దాపూర్, ముష్టి పెల్లి, చంద్రంపేట, రగుడు, విలీన గ్రామాలకు చెందిన రైతులకు వడ్లు ఆరబెట్టుటకు సరైన స్థలం లేనందున గత ఐదు సంవత్సరముల నుండి సిరిసిల్ల రెండవ బైపాస్ లో ఒక సైడు రోడ్డు వడ్లు ఆరబెట్టుకోవడానికి



ఉపయోగించుకున్నామని అదేవిధంగా బైపాస్ కి ఇరువైపులా సెంట్రల్ లైటింగ్ అమరచడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు. కావున ఈసారి కూడా రెండవ బైపాస్ లో వడ్లు ఆరబెట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్, 1 వార్డు మాజీ కౌన్సిలర్ పోచవేని సత్య ఎల్లయ్య, 24 వ వార్డు మాజీ కౌన్సిలర్ బుర్ర లక్ష్మి మల్లికార్జున్, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి లతా మధు, 9 వార్డు మాజీ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే తోట



మద్నూర్ /అక్టోబర్ 08 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )
ఉమ్మడి డోంగ్లీ మండలానికి చెందిన ధనంజయ్ పటేల్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు, మండల అధ్యక్షులు గజానంద్ దేశాయి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ యువత చూపు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విధానం కు హర్షం చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రదాత కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అనీ తెలియ జేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టితోనే సాధ్యం అనీ తెలియ జేయడం జరుగుతుంది. జుక్కల్ నియోజక వర్గంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో భారీ మెజారిటీలతో గెలుపొందటం ఖాయం అనీ తెలిపారు.ధనంజయ్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడే ఏకైక పార్టీ అనీ తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం కు నేను ఉన్నా అనే ప్రజలకు ధైర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే కాంతారావు యొక్క అభివృద్ధికి నేను స్వచ్ఛందంగా బీజేపీ పార్టీ అధ్యక్ష పదవి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి



ఎమ్మెల్యే కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేడుకోవడం జరిగిందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. యువత సహకారం తో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ధనంజయ్ పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం తో ఉమ్మడి మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. ధనంజయ్ పటేల్ కు అన్ని వర్గాల వారితో మంచి సంబంధాలు కలిగి ఉండటం వలన కాంగ్రెస్ పార్టీకి మంచి నాయకుడు చేరడం తో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలలో పుంజుకోవడం ఖాయం గా ఏర్పడుతుంది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, డోంగ్లీ మండల అధ్యక్షులు గజానంద్ దేశాయి, లాయర్ రాజు పటేల్ , సాయి పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, విలాస్ గైక్వాడ్, రైస్ ఖాన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగ స్ఫూర్తి పై జరిగిన దాడి



- ప్రజాస్వామ్య విలువలపై దాడి హేయమైన చర్య
- చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని ఐ.వై.సి తీవ్రంగా ఖండిస్తుంది
- అత్యున్నత హోదాలో దళితుడు ఉండటం ఓర్వని ఆధిపత్య శక్తులు
- అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలి ఐవైసి జిల్లా అధ్యక్షులు : చీకటి కార్తీక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 08/అక్షరం న్యూస్‌బీ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద, రాజ్యాంగ స్ఫూర్తి మీద, ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని ఐవైసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ, శాంతియుత ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద సుప్రీం కోర్టు ధర్మాసనంపై విధుల్లో ఉన్న చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగ స్ఫూర్తిపై జరిగిన దాడిగా భావిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డిఅధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చీకటి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడిగా చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి స్ఫూర్తిదాయకుడిగా నిలిచాడని, అలాంటి వ్యక్తి మీద దాడికి దిగడం ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని మండిపడ్డారు. ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడి ఇది అన్నారు. విధుల్లో ఉండగానే పేపర్ రోల్ విసిరే బూటుతో దాడి చేసే ప్రయత్నం చేసిన లాయర్ రాకేష్ కిషోర్ ను చట్టప్రకారం కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని నింపుకొని విధుల్లో ఉండగానే సుప్రీంలో దాడికి దిగడం హేయమైనదని అన్నారు. దాడి చేసినా మనోనిబ్బరాన్ని కోల్పోకుండా ఇలాంటి ఘటనలు నా దృష్టిని మళ్లించలేవు, నా పనితీరును ప్రభావితం చేయలేవని స్పష్టంగా ప్రకటించి తనపై కేసు పెట్టనని చెప్పి కోర్టులో వివిధ కేసులపై విచారణ కొనసాగించిన గొప్ప హృధారభావం ఉన్న వ్యక్తి జస్టిస్ గవాయి అని గుర్తుచేశారు. స్వతంత్రమైన న్యాయవ్యవస్థలో ఇలాంటి ఘటనలు జరగకుండా కుల, మత, రాజకీయ ఇతరత్రా ఆధిపత్య ప్రభావాలు లేకుండా కాపాడాలని, ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఇల్లందు ప్రెసిడెంట్ ఈసం లక్ష్మణ్, భద్రాచలం ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, అశ్వారావుపేట ప్రెసిడెంట్ గుంపుల రవితేజ, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ లు, మతిన్, రామ్మూర్తి, పవన్ ప్రణయ్ వెంకటేష్, సోషల్ మీడియా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అరుణ్, మౌనిష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కల్లూరి సంపత్, అశోక్, ప్రేమ్, సదా, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల టీచర్ల పెండింగ్ జీతాలు చెల్లించాలి






- ప్రిన్సిపాల్ కి వినతిపత్రం అందజేసిన టీచర్లు

కరీంనగర్/హుజురాబాద్/,అక్టోబర్08/అక్షరం న్యూస్ :

హుజూరాబాద్ మండలంలోని తెలంగాణ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల ( బాలికలు) లో పని చేస్తున్న పార్ట్ టైం అవుట్సోర్సింగ్ టీచర్లకు గత మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మికుంట మండలంలోని గంద్రపల్లిలో నిర్వహిస్తున్న హుజూరాబాద్ కి చెందిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల ( బాలికలు) లో పనిచేసే పార్ట్ టైం అవుట్సోర్సింగ్ టీచర్లు బుధవారం తమ ప్రిన్సిపాల్ ఇందిరా కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆహర్నిశలు పనిచేస్తూ రాత్రి స్టడీ అవర్స్ కి విధులు నిర్వహించి రాత్రి 9 తరువాత తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటు ఇండ్లకు చేరుకుంటున్నామని అయినప్పటికి మూడు నెలల జీతాలు రాక కుటుంబ నిర్వహణ కష్టతరమవుతుందని పెరిగిన నిత్యవసర ఖర్చుల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలను సకాలంలో విడుదల చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టీచర్లు నర్మదా, నిరోషా, స్వప్న, ప్రశాంతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 08/అక్షరం న్యూస్:

జమ్మికుంట మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఆబాది జమ్మికుంట లో రైతులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు రైతులకు వ్యాధుల పైన అవగాహన కల్పించి వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ కరీంనగర్ ఏరియా మేనేజర్ నరేష్, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ అఖిల స్థానిక గ్రోమోర్ కేంద్రం మేనేజర్ అనిల్, ఎఫ్ ఎస్ ఏ భాను ప్రకాష్ రెడ్డి, సీఈ మురళి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ (ఇంచార్జ్) గా శ్రీమతి ఏ.సరిత బాధ్యతల స్వీకరణ.....



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్-8 అక్షరం న్యూస్‌బీ కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థలో ( సెక్రెటరీ ) గా పనిచేస్తున్న శ్రీమతి సరితకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ హైదరాబాద్ వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు మేరకు పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ (ఇంచార్జ్) సెక్రటరీ గా ఈరోజు ఉదయం బాధ్యతలు చేపట్టారు.

## ఘనంగా పోషణ మాసోత్సవాలు

- పౌష్టికాహారం,పరిశుభ్రత పై అవగాహను



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 8/కేసముద్రం :-ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం మండలం,పెనుగొండ సెక్టార్ లోని రంగాపురం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి అంగన్ వాడీ సూపర్వైజర్ ఆర్. విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు బాలికలు,గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అంగన్ వాడీ టీచర్లు వారికి సలహాలు,సూచనలు అందజేయాలని తెలిపారు. నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలని, తల్లులు బాలింతలు,గర్భిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూపర్వైజర్ ఆర్. విజయ సూచించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పాలు,గుడ్లు,ఆకు కూరలు,పప్పు దినుసుల ప్రదర్శన ఏర్పాటుచేసి పౌష్టికాహారం పై తల్లులు, గర్భిణీ స్త్రీలు,బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కన్న జయమ్మ, ఎల్. ధనలక్ష్మి, ఎం. క్రాంతి,పి. పద్మజ తో పాటు పలువురు ఆయాలు,చిన్నారుల తల్లులు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరాలు విద్యార్థులకు సేవా దృక్పదాన్ని పెంపొందిస్తాయి

- కరీంనగర్ జిల్లా డి ఐ ఈ ఓ, వి. గంగాధర్



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 08/అక్షరం న్యూస్: జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఏడు రోజులుగా వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి బుధవారం రోజున ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిఐఈఓ, ఎన్ఎస్ఎస్ చైర్మన్ వి. గంగాధర్ హాజరై మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సామాజిక సేవ కార్యక్రమాల పైన విద్యార్థులకు వాలంటీర్స్ కి సేవా దృక్పథాన్ని పెంపొందించుకునే అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. విద్యార్థులు ప్రజలకు ఏ విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని విషయాల పైన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏం హేమలత, కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ విశ్వనాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇంచార్జ్, శ్రీధర్ అధ్యాపకులు, అబద్ధం కుంట పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం సదానందం , ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి

- హుజురాబాద్ తహాశీల్దార్ కనకయ్య.



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 08/అక్షరం న్యూస్:

సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని 30 రోజులలోపు తప్పనిసరిగా అందించాలని తహశీల్దార్ కనకయ్య స్పష్టం చేశారు. సమాచారం పొందడం ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా, పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విద్యార్థులు, పౌరులు పాల్గొన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ... "పౌరులు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వడంలో విఫలమైతే, సంబంధిత అధికారులు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్‌కు బాధ్యులవుతారు," అని హెచ్చరించారు. సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు కొలిపాక రమేష్, మేకల నవీన్ కుమార్, స్వప్న, యాల ముత్యంరెడ్డి, అనిల్ కుమార్, మూగల రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి ఎం ఎస్ జైత్రయాత్ర ప్రారంభం

- ఎన్టిపిసి రిహాండ్ లో కూడా బిఎంఎస్ గెలుపు



జ్యోతినగర్ ఎన్ టి పి సి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండంలో ఇటీవల జరిగిన గుర్తింపు యూనియన్ లో విజయం సాధించిన బిఎంఎస్ తన జైత్ర యాత్ర కొనసాగిస్తోంది. 35 సంవత్సరాల తర్వాత రామగుండం ఎన్ టి పి సి లో గత నెల 25న జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిన బిఎంఎస్ బుధవారం ఉత్తరప్రదేశ్ లోని ఎన్టిపిసి రిహాందులో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఏఐటీయూసీ పై విజయం సాధించింది. బుధవారం జరిగిన ఈ ఎన్నికల్లో బిఎంఎస్ కు 51 ఏఐటియుసి 46 ఐఎన్టీయూసీ 28 ఓట్లు వచ్చాయి. స్వల్ప మెజారిటీతో అయినప్పటికీ రెండు ప్లాంట్లలో బిఎంఎస్ గెలవడంతో బిఎంఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నది. ఈనెల 15న కోర్బా థర్మల్ ప్లాంట్ లో జరిగే గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో కూడా బిఎంఎస్ గెలుస్తుందని రామగుండం ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ బిఎమ్ఎస్ కార్యదర్శి ఎన్. సాగర్ రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. రిహాండ్లో బి ఎం ఎస్ గెలవడం పట్ల రామగుండం ఎన్టిపిసి లో స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. టౌన్షిప్ లోని షాపింగ్ సెంటర్ వద్ద టపాకాయలు పేల్చారు. ఎన్టిపిసి కార్మికులకు బిఎంఎస్ న్యాయం చేస్తుందని కార్మికుల్లో గట్టి నమ్మకాన్ని చురగొన్నమని ఎన్టిపిసి కార్మిక సంఘం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తెలిపారు. బిఎమ్ఎస్ జాతీయ ద్వైపాక్షిగా కమిటీ సభ్యులు మల్లేశం నాయకత్వంలో బి ఎం ఎస్ విజయపరంపర కొనసాగుతుందని, సత్యనారాయణ రెడ్డి, రంజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ నాయకులు బండారి కనకయ్య గాండ్ల కొమురయ్య కే సత్తయ్య మహేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీని గెలిపించండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్



జనగామ జిల్లా/జఫర్ గడ్,/( అక్షరం న్యూస్) అక్టోబర్08 : స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఐ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా సర్పంచులుగా ప్రజా ప్రతినిధులుగా గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ కోరారు. బుధవారం రోజున ఉప్పుగల్లు గ్రామంలో సిపిఐ పార్టీ సమావేశం పెండ్యాల సమ్మయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ హాజరై నూతనంగా పార్టీలో చేరిన వారిని అభినందించారు.వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.సమాజంలో యూవకులు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం పని చేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉప్పుగల్లు గ్రామంలో సిపిఐ ఎర్రజెండా ఎగురవేయాలని కోరారు ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు అన్నెపు అజేయ్, ఎండీ జాఫర్,మంద బుచ్చయ్య,సాయిలు,ఎర్రం సతీష్,ఎర్రం మధు,శంకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.సిపిఐలో గ్రామ యువకులు చేరిక ఉప్పుగల్లు గ్రామంలో సిపిఐలో యువకులు పెద్ద సంఖ్యలో చేరారు సిపిఐలో చేరిన వారిలో 25 కుటుంబాలు పార్టీ ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు.చేరిన వారిని పార్టీ నేతలు అభినందించారు ఈ చేరికలతో కూనూరులో సిపిఐ పార్టీ మరింత బలపడిందని పేర్కొన్నారు.

## 8 కాళ్ల గొర్రెపిల్ల జననం



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 8 /అక్షరం న్యూస్ :-
ఇంటికన్నె గ్రామంలో అరుదైన వింత సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రెల కాపరి చెలగొల్ల కట్టయ్య గొర్లమందలో ఒక గొర్రె ఇటీవల ఎనిమిది కాళ్ల గొర్రెపిల్లకు జన్మనిచ్చింది.సాధారణంగా నాలుగు కాళ్లతో పుట్టే జీవికి అదనంగా నాలుగు కాళ్లు ఉండటం చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. ఈ వింత గొర్రెపిల్ల పుట్టుక గురించి తెలియగానే, గ్రామస్తులు,చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో కట్టయ్య ఇంటి వద్దకు చేరుకుని దానిని ఆసక్తిగా తిలకించారు.కొందరు దీనిని విచిత్రంగా భావించగా, మరికొందరు అదృష్టంగా భావిస్తున్నారు.పశువైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,ఇలాంటి అరుదైన జననాలను జన్యుపరమైన లోపాలు ( పోలేమీలియా ) లేదా గర్భధారణ సమయంలో సంభవించే అసాధారణ పరిస్థితులుగా పరిగణిస్తారు. ఏదేమైనా,ఎనిమిది కాళ్ల గొర్రెపిల్ల జననం మాత్రం ఇంటికన్నె గ్రామంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## 2025-27 రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -08 అక్షరం న్యూస్‌బీ
తెలంగాణ రాష్ట్ర మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు రూ. 3,00,000/- (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాల కైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు,లేదా పాన్ కార్డు విద్యా ధ్రువీకరణలు,కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ధరకాస్తు (గౌడ/ఎస్.సి) కలిగి ఉండాలని తెలిపారు. రెండేళ్ల కాలానికి లైసెన్స్‌లు 01-12-2025 నుంచి 30-11-2027 వరకు అమలులో ఉంటాయి. దరఖాస్తులు 26-09-2025 నుండి 18-10-2025 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి. మద్యం షాపు దక్కించుకున్న వ్యక్తి 15/11/2025 వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందించాలని, జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం, ఎల్.ఐ.సి. భవనం ఎదురుగా, పెద్దపల్లి వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు.వివరాలకు అధికారిక వెబ్‌సైట్ ను లేదా వివరాలకు డి.పి.ఈ.వో.. ..8712658814,ఎస్.హెచ్.ఓ పెద్దపల్లి...8712658817,ఎస్.హెచ్.ఓ రామగుండం. ..8712658818,ఎస్.హెచ్.ఓ సుల్తానాబాద్... 8712658819, ఎస్.హెచ్.ఓ మంథని...8712658820 నెంబర్లలోసంప్రదించాలని, కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని, తమ దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా సమర్పించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామగుండం ఎన్టిపిసి ని సందర్శించిన సిఐఎస్ఎఫ్ఓ సౌత్ జోన్ డిఐజి






జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
సిఐఎస్ఎఫ్ సౌత్ జూన్ 2 డిఐజి డాక్టర్ రాఘవేంద్ర కుమార్ బుధవారం రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ సందర్శించారు. ప్లాంట్ లోని వివిధ యూనిట్లను ఆయన భద్రతా చర్యల గురించి పరిశీలించారు. ఆయన రాక సందర్భంగా రామగుండం సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అరవింద్ కుమార్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం ఇచ్చారు. సిఐఎస్ఎఫ్ బ్యాలెట్ లో ఆయనకు గౌరవ వందనం లభించింది. అనంతరం భారత్లో ఆయన రికార్డులు తనిఖీ చేశారు. సిఐఎస్ఎఫ్ జవాన్లు ఫైర్ వింగ్ తదితర విభాగాల గురించి ఆయన చర్చించారు.

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని
- మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలిలి
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్




పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 08 అక్షరం న్యూస్‌బీ
స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. లికలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్‌లి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూలి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు.అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం అక్టోబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, అక్టోబర్ 14 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి మొదటి విడతలో పెద్దపల్లి జిల్లాలో 68 ఎంపిటిసి, 7 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. రిటర్నింగ్ అధికారులకు, ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ పూర్తయిందని, నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రత కల్పించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు పట్టిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, ఆర్డీవోలు గంగయ్య ,సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## బీసీ సంక్షేమసంఘం మండలాధ్యక్షుడిగా రవికుమార్




పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 08 అక్షరం న్యూస్‌బీ
బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షునిగా కాపులపల్లి గ్రామానికి చెందిన సింగారపు రవికుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ప్రెస్ క్లబులో బుధవారం జరిగిన సమావేశంలో సురేష్ గౌడ్, రవికుమార్ యాదవ్ ఇరువురు మాట్లాడుతూ, బీసీ హక్కులకోసం, విద్యాఉపాధి, చట్టసభలతో పాటు అన్ని రంగాల్లో బీసీలకు న్యాయంగా దక్కాల్సిన వాటాకోసం ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శిగా ఓదెల మండలం పిట్టలఎల్లయ్యపల్లి గ్రామానికి చెందిన కందుల అశోక్ పటేలును నియమించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగాఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 08: స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని తహసీల్దార్ పటేకిశోర్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో రఘు నాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసిన, నిల్వ చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీస కుంటామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కీలక గ్రామాలు, సాధారణ గ్రామాలను గుర్తించి ఎన్నికల నియమాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించేలా అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి, నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు ప్రజలు సహకరించాలని కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురద చల్లే ప్రయత్నం చేయకండి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ు దేశిని కోటి



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 08/అక్షరం న్యూస్:
పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన వాక్యాలను కొంతమంది కావాలని దురుద్దేశంతో వక్రీకరించి దుష్ప్రచారానికి వెనుకుండి ప్రోత్సహిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి మీడియాతో అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ కు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా, రాష్ట్ర కాంగ్రెస్ లో క్రియాశీలకంగా ఉన్నవారు. వీరిద్దరూ మంచి స్నేహితులు ఆ సన్నిహితంతో సంభాషించుకోవడం తప్ప, తెలంగాణ రాష్ట్రంలో ఏ కులానికి, ఏ వర్గానికి కించపరిచే విధంగా మాట్లాడే వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ కాదు అని ఆయన స్పష్టం చేశారు. క్యాబినెట్ మంత్రులందరూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న క్రమంలో కొంతమంది ఉద్దేశపూర్వకంగా, బీసీ ఎస్సీ మైనారిటీ నాయకుల ఎదుగుదల ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, వారు తమ పద్ధతి మార్చుకోవాలని సూచించారు.

## చేతి,కాలి వేళ్లు వాచాయి.. సరిగ్గా రెండు నెలల్లోనే..

మన శరీరంలోని ప్రతీ అవయవం ఒకదానితో ఒకటి ఇంటర్ లింక్ అయి ఉంటాయి. ఓ అవయవం పాడైందంటే.. ఇందుకు సంబంధించిన సూచనలు శరీరంలో ఏదో ఒక చోట ఇన్ఫెక్షన్ల రూపంలో బయటపడతాయి. మనం వాటిని వీలైనంత త్వరగా గుర్తించి వైద్యం చేయించుకోవాలి. అశ్రద్ధ, ఆలస్యం చేస్తే ప్రాణాలే పోయే అకాశం ఉంది. తాజాగా, ఆస్ట్రేలియాకు చెందిన 55 ఏళ్ల ఓ వ్యక్తి చేతి, కాలి వేళ్లు బాగా వాచాయి. ఆ వాపు ఎంతకీ తగ్గకపోవటంతో అతడు ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ ఓ షాకింగ్ విషయం బయటపడింది. అతడికి అరుదైన 'స్క్వామస్ సెల్ లంగ్ క్యాన్సర్' ఉన్నట్లు తేలింది. క్యాన్సర్ విషయం బయటపడ్డ కొన్ని రోజులకే అతడు చనిపోయాడు. ఈ క్యాన్సర్ మనుషులకు చాలా ఎక్కువగా వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఆ క్యాన్సర్ శరీరంలోని అన్ని బాగాలకు పాకుతుందని అన్నారు. మృతుడి కాలి, చేతి వేళ్లలోని ఎముకలు మొత్తం క్యాన్సర్ ట్యూమర్లతో పాడయ్యాయని వెల్లడించారు. స్క్వామస్ సెల్ లంగ్ క్యాన్సర్ శరీరంలోని మెదడు, వెన్నెముక, ఎముకలకు కూడా వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఆఖరికి ఎండ్రినల్ గ్లాండ్, లివర్‌కు కూడా వ్యాపిస్తుందన్నారు. లంగ్ క్యాన్సర్ కేసుల్లో 80 నుంచి 90 శాతం వరకు ఇవే ఉంటాయని అన్నారు. అయితే, ఈ క్యాన్సర్ నుంచి బయటపడ్డం చాలా కష్టమని అంటున్నారు. ఈ క్యాన్సర్ ఎక్కువ మందిలో కనిపించినా.. అది లేట్ స్టేజిలో మాత్రమే బయటపడుతుందని అన్నారు. అందుకారణంగానే ఆ క్యాన్సర్ నుంచి బయటపడ్డం చాలా కష్టమని అంటున్నారు. బతికున్నంత కాలం తక్కువ నొప్పితో బతికేలా చేయటం మాత్రమే సాధ్యపడుతుందని డాక్టర్లు చెప్పారు.

## మెదడుకు మేత

భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నది. తాజాగా, వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా.. 'మెదడు ఆరోగ్యం'పై 'హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్' కొన్ని సూచనలు చేసింది. వాటిని పాటిస్తే.. మెదడు ఆరోగ్యంతోపాటు మానసిక స్థితినీ మెరుగుపరుచుకోవచ్చు. బ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్స్, సుడోకు లాంటి ఫజిల్స్‌ను పూర్తిచేయడం, చదరంగా ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి. క్రమంతప్పని వ్యాయామం.. మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది. భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా-3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయస్కులలో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి, బరువును నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ఆహారంలో ఉప్పును తగ్గించుకోండి. ఇక ధూమపానం, మద్యపానం కూడా మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగాకులో ఉండే నికోటిన్, మద్యంలో ఉండే కెఫీన్.. రక్త నాళాలపై ప్రభావం చూపుతాయి. వీటిని పక్కన పెట్టేస్తే.. బ్రెయిన్ బాగుంటుంది. భావోద్వేగాలతోపాటు నిద్రనూ జాగ్రత్తగా చూసుకోండి. ఆందోళన, నిరాశ, అలసట, దీర్ఘకాలిక నిద్రలేమి.. ఏకాగ్రతతోపాటు జ్ఞాపకశక్తినీ దెబ్బతీస్తాయి. మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజూ ఏడు నుండి తొమ్మిది గంటలపాటు కంటినిండా నిద్రపోండి. తలకు గాయం కాకుండా కాపాడుకోండి. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు, క్రీడల సమయంలో తలకు దెబ్బతగలకుండా.. హెల్మెట్ ధరించండి. ఇలాంటి ఆరోగ్యకరమైన అలవాట్లు.. మెదడును సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతాయి.

## ఇంట్లోనే బీపీ చెక్ చేసుకుంటున్నారా? ఈ ముఖ్య విషయాలపై జాగ్రత్త.!

రక్తపోటు (బీపీ) చాలా మందికి సాధారణ సమస్యగా మారింది. దీనిని నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. అయితే, తరచూ హాస్పిటల్‌కి వెళ్లకుండానే, మనం ఇంట్లోనే బీపీ చెక్ చేసుకోవచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు లేదా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు రెగ్యులర్‌గా బీపీ చెక్ చేసుకోవడం తప్పనిసరి. అయితే, ఇంట్లో బీపీ సరిగ్గా కొలవాలంటే పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..సరైన బీపీ యంత్రాన్ని ఎలా ఎంచుకోవాలి

బ్రాచియల్ కఫ్ తీసుకోండి. ఇది మణికట్టు కఫ్ కంటే మీకు మరింత ఖచ్చితమైన రీడింగ్ ఇస్తుంది.ఆటోమేటిక్ మానిటర్ తీసుకోవడం ఉత్తమం.మెమోరీ ఉన్న మానిటర్ తీసుకోండి. ఇది పాత రీడింగ్‌లను సేవ్ చేస్తుంది.కఫ్ మీ చేయికి సరిగ్గా సరిపోయేలా చూసుకోండి.పరికరం కరెక్ట్‌గా పని చేస్తుందో లేదో చెక్ చేయండి. ఒకసారి డాక్టర్ వద్ద లేదా ఫార్మసీలో సరిచూసుకోండి.బీపీ చెక్ చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

బీపీ చెక్ చేసే 30 నిమిషాల ముందు ధూమపానం చేయడం, టీ/కాఫీ తాగడం, లేదా వ్యాయామం చేసే అలవాటు మానుకోండి.ఐదు నిమిషాలు ప్రశాంతంగా కూర్చొని విశ్రాంతి తీసుకోండి.

# వైభవంగా మహా పూర్ణాహుతి, చక్ర తీర్థం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ అక్టోబర్ -08(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండల కేంద్రం లో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు శ్రీవారి చక్రస్నానం క్రతువును ఆయన అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివ కేశవుల ఆలయాల బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రఘునాథ చార్యులు, యజ్ఞాచార్యులు కృష్ణమాచార్యులు, సహాయ యజ్ఞాచార్యులు కృష్ణ స్వామి, విశేష పూజలతో పాటు దేవతామూర్తులకు చక్ర తీర్థం నిర్వహించారు. శివాలయంలో వేద పండితులు హరీష్ శర్మ, పోతుకూచి పార్థసారథి నేతృత్వంలో శ్రీ గంగా సహిత ఉమామహేశ్వర స్వామి దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు హరిహరనామ స్మరణ చేశారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.ఉత్సవాల్లో జరిగిన అన్ని సేవలూ సఫలమై లోకం క్షేమంగా ఉండటానికి, భక్తులు సుఖశాంతులతో ఉండటానికి స్వామి వారికి చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమం లో.ఆలయ చైర్మన్ మిడిదొడ్డి శరయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతిరోజూ 7వేల అడుగులు నడిస్తే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

**అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి..!**

నడక ఆరోగ్యానికి చాలా మంచిదనే విషయం అందరికీ తెలుసు. నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడడం, బరువు తగ్గడం, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. తాజాగా ఓ అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ 7వేల అడుగులు వేయడం వల్ల క్యాన్సర్, డయాబెటిస్, డిప్రెషన్, డిమెన్షియా తదితర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనం ప్రచురితమైంది. ప్రపంచవ్యాప్తంగా 1,60,000 మందికిపైగా చేసిన 57 పరిశోధనలను విశ్లేషించిన అనంతరం ఈ అధ్యయనం ఫలితాలను ప్రచురించారు.



**ఆరోగ్య ప్రయూజనాలు ఇవే..**

ఈ అధ్యయనం ప్రకారం రోజుకు కనీసం 7వేల అడుగులు నడిస్తే గుండెజబ్బులు తగ్గే అవకాశం 25 శాతం ఉంటుంది. క్యాన్సర్ ప్రమాదం 6శాతం, టైప్-2 డయాబెటిస్ 14శాతం తగ్గుతుందని పేర్కొంది. డిమెన్షియా ప్రమాదం 38 శాతం, డిప్రెషన్ 22శాతం, కాలుజారిపడే ఘటనలు 28శాతం తగ్గుతుందని.. అంతేకాకుండా మరణం సంభవించే అవకాశాన్ని దాదాపు 50శాతం వరకు తగ్గించవచ్చని అధ్యయనం తెలిపింది. అయితే, ప్రస్తుతం రోజుకు 10వేల అడుగులు సాధారణంగా లక్ష్యమని.. అయితే, తక్కువ శారీకశ్రమ చేసే వారికి ఇది సాధ్యం కాకపోవచ్చు. అయితే, 7వేల అడుగులు మాత్రం ప్రతి ఒక్కరికీ నడవగలరని పరిశోధకులు పేర్కొంటున్నారు.

**పరిశోధకులు ఏమన్నారంటే..?**

ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయంకి చెందిన ప్రొఫెసర్ డింగ్ డింగ్ మాట్లాడుతూ 10వేల అడుగులు నడవడం చురుగ్గా ఉన్న వ్యక్తులకు సరిపోతుందని.. కానీ, రోజుకు 7వేల అడుగులు నడవడం కూడా ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు. ఇది సాధారణ వ్యక్తులకు కూడా సాధ్యమన లక్ష్యమని చెప్పారు. కేవలం 2వేల అడుగులు నడిచే వారి కంటే 4వేల అడుగులు నడిచే వారిలో మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు కనిపించాయన్నారు. కొన్ని సందర్భాల్లో.. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలున్న వారిలో 7వేల అడుగులకు మించి నడవడం వల్ల మేలు కలుగుతుందన్నారు. అయితే ఎక్కువ శాతం సమస్యలున్న వారిలో 7వేల అడుగులు నవడం ద్వారా మంచి ప్రయోజనాలు ఉన్నట్లు అధ్యయనంలో వెల్లడైందని తెలిపారు.


**పరిమితులపై పరిశోధకులు స్పందన..**

ఈ అధ్యయనంలో కొన్ని పరిమితులను సైతం పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా క్యాన్సర్, డిమెన్షియా వంటి అంశాల్లో వయసు ఆధారంగా విశ్లేషణలు తక్కువగా ఉండడం వల్ల కొంత ప్రభావం చూపిందని తెలిపారు. ఇప్పటికీ, రోజువారీ అడుగులను లెక్కించడం అనేది శారీరక వ్యాయామాన్ని కొలిచే సులభమైన మార్గమని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ ఫలితాలు భవిష్యత్తులో ప్రజారోగ్య మార్గదర్శకాలను రూపొందించడంలో కీలకంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. నడకను ప్రోత్సహించేలా సాధ్యమైన, సమర్థవంతమైన పరిష్కారంగా ఈ అధ్యయనం నిలుస్తుందని పేర్కొంటున్నారు

## రోజూ గంటల తరబడి కూర్చుని పని చేస్తున్నారా..?

**కొన్నేళ్ల తర్వాత మీకు వచ్చే అనారోగ్య సమస్యలు ఇవే..!**

ప్రస్తుతం చాలా మంది గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాలే చేస్తున్నారు. ఒకప్పుడు శారీరక శ్రమ ఎక్కువగా చేసే ఉద్యోగాల్లో ఉండేవారు. మన పూర్వీకులు చేతి వృత్తులు, వృత్తి పనులు చేసేవారు. దీంతో వారికి రోజూ శారీరక శ్రమ ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. ఎక్కడ చూసినా కంప్యూటర్లు వచ్చేశాయి. దీంతో మన పని చాలా తేలికైపోయింది. శారీరక శ్రమను మొత్తానికే తగ్గించేశారు. నూటికి 90 శాతం మంది కూర్చుని చేసే ఉద్యోగాలే చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు లేదా నైట్ షిఫ్ట్ అయితే రాత్రి నుంచి ఉదయం వరకు కూర్చుని గంటల తరబడి పనిచేస్తున్నారు. అయితే అంతా బాగానే ఉన్నా ఇలాంటి జీవన విధానం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. రోజూ శారీరక శ్రమ కచ్చితంగా ఉండాలని అంటున్నారు. రోజుకు 8 గంటల కన్నా ఎక్కువగా కూర్చుని పనిచేసే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు.



**వెన్నుపై భారం..**

రోజుకు 8 గంటలకన్నా ఎక్కువగా కూర్చుని పనిచేస్తే మన వెన్నెముక ఆకారం మారుతుందని వైద్య నిపుణులు అంటున్నారు. ఎక్కువ సేపు కూర్చుని ఉండడం వల్ల వెన్నెముక కండరాలు బలహీనంగా మారిపోతాయి. అలాగే పొట్ట, ఛాతి దగ్గర ఉండే కండరాల పటుత్వం తగ్గిపోతుంది. ఆయా భాగాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగక వెన్నెముక ఆకారం పోతుంది. దీంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. అలాగే చూపులో కూడా తేడా వస్తుంది. దృష్టి తగ్గుతుంది. తలనొప్పి సమస్య అధికంగా వస్తుంటుంది. రోజూ శారీరక శ్రమ లేకుండా గంటల తరబడి కూర్చుని పనిచేసేవారికి కొన్ని సంవత్సరాలకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అలాంటి వారికి ముందుగా బీపీ వస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ ముప్పు పెరుగుతుంది. ఏదో ఒక సమయంలో గుండె పోటు వస్తుంది. ఫలితంగా ప్రాణాంతకం అవుతుంది. కనుక రోజూ శారీరక శ్రమ ఉండాలని అంటున్నారు.

**షుగర్ వచ్చే అవకాశం..**

గంటల తరబడి కూర్చుని పనిచేసేవారిలో కాళ్లలో రక్త నాళాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగక ఆయా భాగాల్లో రక్తం గడ్డ కడుతుంది. దీంతో వెరికోస్ వీన్స్ సమస్య వస్తుంది. అలాగే ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారు అధికంగా బరువు పెరుగుతారు. శరీరంలో కొవ్వు చేరుతుంది. కండరాలు, ఎముకలు సైతం బలహీనంగా మారుతాయి. తీవ్రమైన నొప్పులు వస్తాయి. ఆయా భాగాలను కదిలించాలంటేనే నొప్పిగా ఉంటుంది. గంటల తరబడి కూర్చుని పనిచేయడం జీర్ణ వ్యవస్థపై కూడా ప్రభావం చూపిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం కాదు. దీంతో అజీర్తి ఏర్పడుతుంది. ఇది మలబద్ధకానికి దారి తీస్తుంది. టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మానసికంగా ఒత్తిడి అధికంగా ఉంటుంది కనుక నిద్రపై ప్రభావం చూపిస్తుంది. నిద్ర సరిగ్గా పోలేకపోతుంటారు. డిప్రెషన్, ఆందోళన బారిన పడతారు.

**ఇలా చేయండి..**

ఆయా అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ కనీసం 30 నిమిషాల పాటు ఏదైనా తేలికపాటి వ్యాయామం అయినా చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే పనిచేసే సమయంలో వీలైనంత వరకు లేచి తిరిగే ప్రయత్నం.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## మీ పిల్లలు ఒత్తిడికి గురవుతున్నారా.. ఇలా గుర్తించండి!



విద్యారంగంలో పెరుగుతున్న పోటీతత్వం.. విద్యార్థులపై ఒత్తిడిని పెంచుతున్నది. అది వారి మానసిక, శారీరక వికాసంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. పసివాళ్ల బాల్యాన్ని చిత్తు చేస్తున్నది. ఈ పరిస్థితి దీర్ఘకాలంలో వారి అభ్యాసన సామర్థ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లల మానసిక ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉన్నదని సూచిస్తున్నారు. ఒత్తిడికి గురయ్యే చిన్నారులు.. దేనిపైనా దృష్టి కేంద్రీకరించలేరు. వారి ఏకాగ్రత దెబ్బతింటుంది. పనితీరు కూడా మందగిస్తుంది. మతిమరుపు, జ్ఞాపకశక్తి లోపం, వారిలో వారే మాట్లాడుకోవడం, చదువులో వెనకబడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవన్నీ.. పిల్లలపై వారి సామర్థ్యాన్ని మించి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని చెప్పడానికి సూచనలు. చదువుకు సంబంధించిన ఒత్తిడి వల్ల విద్యార్థులను ఆందోళన, నిద్రలేమి కూడా వేధిస్తుంది. దీర్ఘకాలంలో వారి మానసిక స్థితిలో మార్పులకూ కారణం అవుతుంది. జర్నల్ ఆఫ్ అడోలెసెన్స్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం.. విద్యా ఒత్తిడి అనేది విద్యార్థులలో ఆందోళన, నిరాశ పెంచుతుందనీ, మానసిక స్థితిపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని వెల్లడైంది. అందుకే.. తల్లిదండ్రులు పిల్లల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

### తల్లిదండ్రులే కీలకం..

పిల్లలపై ఒత్తిడిని తగ్గించడంలో తల్లిదండ్రులే కీలకపాత్ర పోషించాలి. తాము సురక్షితంగా, భద్రంగానే ఉన్నామనే భావన వారిలో కలిగించాలి. అందుకు తగ్గట్టుగా ఇంటి వాతావరణాన్ని మార్చుకోవాలి. సాధారణంగా పాఠశాలలో చాలామంది విద్యార్థులు బెరుకుగానే ఉంటారు. వారు స్వేచ్ఛగా ఉండేది, మాట్లాడేది.. ఇంట్లోనే! కాబట్టి, పిల్లలతో బలమైన కమ్యూనికేషన్‌ను ఏర్పరుచుకోవాలి. అప్పుడే.. ఒత్తిడితో కూడిన పరిస్థితులను వారు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటారు. పిల్లలకు సానుకూల బలాన్ని అందించడం.. వారి మానసిక పెరుగుదలను ప్రోత్సహించడంలో సాయపడుతుంది. చివరిగా.. చిన్నారుల లక్ష్యాలను వారే నిర్దేశించుకునేలా ప్రోత్సహించాలి. అప్పుడే.. భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహనకు వస్తారు. పెద్దగా కష్టపడకుండానే, తమకిష్టమైన రంగంలో నిలదొక్కుకుంటారు

## లవంగాలను పాలలో వేసి బాగా మరిగించి రోజూ రాత్రి పూట తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



లవంగాలను మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. వీటిని ఎక్కువగా మసాలా వంటల్లో వేస్తుంటారు. నాన్ వెజ్ వంటకాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. లవంగాలు ఘాటుగా ఉంటాయి కనుక కూరలు కారంగా ఉండాలని కోరుకునే వారు లవంగాలను ఎక్కువగా వాడుతుంటారు. అయితే లవంగాలను నేరుగా కూడా తింటుంటారు. లవంగాలను నోట్లో వేసుకుని నమిలితే అనేక లాభాలు కలుగుతాయి. కానీ ఘాటుగా ఉంటాయి కనుక కొందరు నేరుగా తినలేకపోతుంటారు. అలాంటి వారు లవంగాలను పాలలో వేసి మరిగించి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా కూడా పనిచేస్తుంది. ఆయుర్వేదంలో ఎంతోకాలంగా ఈ మిశ్రమాన్ని ఔషధంగా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలోనే పాలలో లవంగాలను వేసి మరిగించి తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

పాలలో లవంగాలను వేసి మరిగించి తాగితే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం మన శరీరానికి అందుతుంది. ఇది యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల లవంగాలు, పాల మిశ్రమం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. లవంగాలు మన శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తాయి. అందువల్ల ఈ పాలను తాగితే రాత్రిపూట శరీరం వెచ్చగా ఉంటుంది. చల్లని వాతావరణంలో మేలు జరుగుతుంది. అలాగే గొంతు సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా దగ్గు, గొంతు నొప్పి, గొంతులో గరగర, మంట వంటి సమస్యలు తగ్గుతాయి. బ్రాంకైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తుల వాపులు తగ్గి ఆరోగ్యంగా ఉంటాయి.

### జీర్ణ వ్యవస్థకు..

లవంగాలు, పాల మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలోని వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులు ఉన్నవారికి మేలు జరుగుతుంది. లవంగాల పాలను తాగడం వల్ల నిద్రలేమి తగ్గుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు.

### లివర్ ఆరోగ్యానికి..

లవంగాల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి అనేక అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయి. లవంగాల పాలను తాగడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల లివర్ వాపులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటుంది. లివర్ కణాలు రక్షించబడతాయి. లవంగాల పాలను రాత్రి పూట నిద్రకు ముందు తాగితే మేలు జరుగుతుంది. అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉదయం అల్పాహారం తీసుకున్న తరువాత కూడా ఈ పాలను తాగవచ్చు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పొట్టలో తరచూ అసౌకర్యం ఏర్పడే వారు, అలర్జీలు ఉన్నవారు ఈ పాలను తాగకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ ఈ పాలను సేవిస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మామిడి ఆకులతో ఎన్నో లాభాలు..



మామిడి పండ్లు అంటే అందరికీ ఇష్టమే. వీటిని చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వేసవి కాలంలోనే ఇవి మనకు అందుబాటులో ఉంటాయి. మామిడి పండ్లను తింటే అనేక పోషకాలు లభిస్తాయి. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కేవలం మామిడి పండ్లే కాదు వాటి ఆకులు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. మామిడి పండ్లు కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉంటాయి. కానీ మామిడి ఆకులను మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు ఉపయోగించుకోవచ్చు. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగితే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పలు వ్యాధులు నయం అయ్యేలా చేస్తాయి. కనుక మామిడి ఆకులను రోజూ ఉపయోగించాలని వారు చెబుతున్నారు.

### షుగర్ ఉన్నవారికి..

మామిడి ఆకుల్లో మాంగిఫెరిన్, పాలిఫినాల్స్, టెర్పినాయిడ్స్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా కూడా పనిచేస్తాయి. శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గుతాయి. దీంతో ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే మాంగిఫెరిన్, ఆంథో సయనైడిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజంను పెంచుతాయి. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

### మెదడు పనితీరుకు..

మామిడి ఆకుల్లో ఉండే మాంగిఫెరిన్ అనే సమ్మేళనం కారణంగా ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉండి యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల మెదడు ఆక్సీకరణ ఒత్తిడి, వాపులకు గురి కాకుండా ఉంటుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం మామిడి ఆకుల నీళ్లను తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. మామిడి ఆకుల నీళ్లను తాగుతుంటే నాడీ సంబంధ సమస్యలు తగ్గుతాయని, అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. అధిక బరువును తగ్గించేందుకు కూడా మామిడి ఆకులు ఎంతగానో పనిచేస్తాయి. ఈ ఆకులతో నీళ్లను తయారు చేసి రోజూ తాగుతుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కణాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి..

మామిడి ఆకుల్లో హైపోటెన్సివ్ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకుల నీళ్లను సేవిస్తుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ ఆకుల్లో ఉండే క్వర్సెటిన్, మాంగిఫెరిన్ అనే సమ్మేళనాలు శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. మామిడి ఆకుల నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాసనాళాలు, గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం తొలగిపోతుంది. గాలి సరిగ్గా లభిస్తుంది. మామిడి ఆకుల్లో విటమిన్ ఎ, సి అధికంగా ఉంటాయి. కనుక ఈ ఆకులను పేస్ట్‌లా చేసి ముఖం లేదా తలకు పట్టించవచ్చు. దీంతో చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా మామిడి ఆకులు మనకు ఎంతగానో మేలు చేస్తాయి. కనుక ఈ ఆకులు కనిపిస్తే విడిచిపెట్టకుండా ఇంటికి తెచ్చుకుని ఉపయోగించండి.

# జపాన్ ఆరోగ్య రహస్యం.. 100 ఏండ్లు బతికేందుకు ఐదు సూత్రాలు



శతాధిక వృద్ధులు అధికంగా ఉన్న దేశాల్లో జపాన్ ప్రథమ స్థానంలో ఉంటుంది. ఇలా వందేండ్లు పైబడిన వారి సంఖ్య ఏటికేడూ పెరుగుతూ ఉంది. వరుసగా 55వ సంవత్సరమూ ఈ పెరుగుదల నమోదైందని జపాన్ ఆరోగ్యశాఖ ఇటీవల వెల్లడించింది. అయితే ఇలా నిండైన జీవితానికి జపాన్ పాటించే అయిదు పండంటి సూత్రాలను అక్కడి ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో మనమూ తెలుసుకుందాం.

### 1. వాషోకు (ఆహారం)

తినే ఆహారాన్ని ఔషధంగా పేర్కొంటారు జపనీయులు. చేపలు, కూరగాయలు, పులియబెట్టిన ఆహారం ఇందులో ప్రధానంగా ఉంటుంది. ప్రాసెస్ చేసిన చక్కెరలకు దాదాపు దూరంగా ఉంటారు. మాంసం మితంగా తింటారట. అక్కడి సంప్రదాయ వంటల్లో సోయాబీన్ ఎక్కువగా వాడతారు. ఇందులో కొవ్వుల శాతం అత్యల్పం. అందువల్ల పురుషులతో పాటు మహిళల్లోనూ ఊబకాయం అరుదు.

### 2. యుగోకి (కదలికలు)

శరీరాన్ని చురుగ్గా ఉంచడం అన్నది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే విషయం. అలాగని జిమ్‌కి వెళ్లడం లేదా కష్టమైన వర్కవుట్లు సాధన చేయడంలాంటివి చేస్తారని కాదు. సహజంగానే నిరంతరం ఏదో ఒక రకంగా శరీరాన్ని కదుపుతూ ఉంటారిక్కడి వారు. కొద్దిపాటి నడక, కూరగాయలు తేవడం, ఇంటి పనులు చేస్తూ ఉండటంలాంటి వాటి వల్ల శరీరం, మెదడు అనుసంధానమై పనిచేస్తూ ఉంటాయి.

### 3. మోయి (సామాజిక అనుబంధాలు)

ఈ దేశంలోని ఒకినావా అనే ప్రాంతంలో ప్రజలు మరింత మెరుగైన జీవనాన్ని సాగిస్తున్నారు. ఇక్కడ ప్రజలు చిన్న చిన్న సమూహాలుగా జీవిస్తారు. వారంతా సామాజిక, మానసిక దన్నుని అందించుకోవడమే కాదు ఆర్థికంగానూ ఒకరికొకరు అండగా ఉంటారు. ఇలాంటి చోట్లను బ్లూ జోన్లుగా పిలుస్తారు. ఇలా బ్లూ జోన్లలో ఉండే వారు ఒంటరితనం దరిచేరకుండా బలమైన బంధాల మధ్య సంతోషంగా జీవిస్తున్నారనీ నివేదికలు చెబుతున్నాయి.

### 4. ఇకిగాయ్ (అర్థవంతంగా జీవించడం)

జపాన్ భాషలో బాగా ప్రాచుర్యం పొందిన పదం ఇకిగాయ్. మన జీవితాన్ని మనమే అర్థవంతంగా మలచుకోవడం అన్నదే ఇందులోని సౌందర్యం. మనం ఏర్పరచుకునే విలువైన అభిరుచులు, కుటుంబ బాధ్యతలు, స్వచ్ఛంద సేవలాంటివెన్నో మన జీవితానికి ఒక అర్థాన్ని చేకూరుస్తున్నాయని చెప్పే అక్కడి పెద్దలు.. ఈ సూత్రాలను అక్షరాలా పాటిస్తారు. తాము కూడా ఏదో రకంగా ఉపయోగకరమైన వారిమే అన్న భావన ఎవరికి వారే కల్పించుకోగలగడమే ఈ ఇకిగాయ్.

### 5. నివారణ

ఈ ద్వీప దేశపు ఆరోగ్య వ్యవస్థ చికిత్స కన్నా నివారణ మీదే అధిక శ్రద్ధ పెడుతుంది. ఎప్పటికప్పుడు చెకప్‌లు, స్క్రీనింగ్ టెస్ట్‌లు చేస్తూ ఆరోగ్యాన్ని నిరంతరం పరిశీలిస్తూ ఉండటం, వ్యాధి ముదరక ముందే కనిపెట్టి చికిత్స అందించడం ఇక్కడి మాడల్. వీటితో పాటు ప్రజల ఆరోగ్యకరమైన అలవాట్ల కారణంగా పశ్చిమ దేశాలతో పోలిస్తే ఇక్కడ డయాబెటిస్, గుండెజబ్బులు చాలా తక్కువ

# కాకర ఆకులను అంత తేలిగ్గా తీసి పారేయకండి..



వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

కాకరకాయలను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. చేదుగా ఉంటాయన్న కారణం వల్ల వీటిని తినేందుకు ఆసక్తిని చూపించరు. కానీ కాకరకాయలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. అయితే కేవలం కాకరకాయలు మాత్రమే కాదు, వీటి ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. మన దేశంతోపాటు పలు ఆసియా దేశాల వాసులు, ఆఫ్రికా దేశాలు, కరేబియన్ దీవులకు చెందిన ప్రజలు కాకర ఆకులను కూడా తింటుంటారు. కాకర ఆకులు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి పలు వ్యాధులను నయం చేయడంలో సహాయం చేస్తాయి. మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కాకర ఆకులను కూడా తరచూ తినాలని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు. ఇవి అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తాయని అంటున్నారు.

### డయాబెటిస్ ఉన్నవారికి..

కాకర ఆకులను ఆహారంలో భాగం చేసుకుంటే ఎన్నో లాభాలు కలుగుతాయి. వీటిని తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కాకర ఆకుల్లో కారాంతిన్, పాలిపెప్టైడ్-పి, విసిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఇన్సులిన్‌లా పనిచేస్తాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ ఉన్నవారు తరచూ ఈ ఆకులను తింటుంటే మేలు జరుగుతుంది. కాకర ఆకుల్లో ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఫినోలిక్ యాసిడ్లు, ట్రైటర్‌పినాయిడ్స్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### జీర్ణ సమస్యలకు..

కాకర ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ ఆకులను తింటే జీర్ణవ్యవస్థలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. కాకర ఆకులలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు తగ్గుతాయి. కాకర ఆకులు లివర్ కు టానిక్‌లా పనిచేస్తాయి. ఈ ఆకులను తింటే లివర్ వాపులు తగ్గిపోతాయి. లివర్ డ్యామేజ్ అవకుండా ఉంటుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు వెళ్లి లివర్ శుభ్రంగా మారుతుంది. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాల వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

### ఇలా తినండి..

కాకర ఆకులు కూడా కాయల్లాగే చేదుగా ఉంటాయి. కనుక వీటిని తినేందుకు ఎవరూ ఆసక్తిని చూపించరు. కానీ కాస్త చేదును తగ్గించుకుంటే ఈ ఆకులను తినవచ్చు. కాకర ఆకులతో జ్యూస్ తయారు చేసి రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా భోజనానికి 30 నిమిషాల ముందు 30 ఎంఎల్ మోతాదులో ఆ రసాన్ని తాగవచ్చు. లేదా ఈ ఆకులతో నేరుగా కూర చేసుకుని వండి తినవచ్చు. ఇతర కూరగాయలతో కలిపి వండుకోవచ్చు. సూప్‌లు, చారు వంటి వాటిల్లోనూ ఈ ఆకులను వేసుకోవచ్చు. ఈ ఆకులతో టీ తయారు చేసి తాగవచ్చు. ఇక లో షుగర్ సమస్య ఉన్నవారు, గర్భిణీలు ఈ ఆకులను తినకూడదు. కాకర ఆకులపై క్రిమి సంహారక మందులు ఉండే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ ఆకులను బాగా శుభ్రం చేసిన తరువాతే ఉపయోగించాలి. ఇలా కాకర ఆకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## భారత్ నిర్ణయాలను శాసించలేం

- ఎవరితో సంబంధాలు కొనసాగించాలన్నది వారి ఇష్టం
- రష్యా చమురు కొనుగోళ్లే భారత్ ఆర్థికి వృద్ధికి కారణం కాదు
- ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ వెల్లడి



న్యూయార్క్,అక్టోబర్8అక్షరం న్యూస్:
అమెరికా అధ్యక్షుడికి మెల్లగా సొంత వర్గం నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆయన చర్యలు కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో యాదార్థాలన ముక్కుసూటిగా చెప్పేస్తున్నారు. ప్రధానంగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలుపై ట్రంప్ తీరును తప్పుపడుతున్నారు. భారత్ సార్వభౌమత్వ దేశమని ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. ఆ దేశం సొంత నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. ఇతర దేశాలు ఎవరితో సంబంధాలు కొనసాగించాలి.. ఎవరితో కొనసాగించ కూడదు అనేది మేం చెప్పాలనుకోవడం లేదు. ఈ విషయంలో మేం ఎవర్నీ శాసించడం లేదు అని గ్రీర్ తెలిపారు. రష్యా నుంచి కొనుగోలు చేసే చమురే భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం కాదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. అయినా ఇప్పటికే భారత్ తన చమురు కొనుగోళ్లను మాస్కో నుంచి మళ్లిస్తోందని తెలిపారు. న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనామిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి. కానీ, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదు. డిస్కౌంట్ ధరల కారణంగా గత రెండు, మూడేళ్ల నుంచి రష్యా చమురును ఎక్కువగా కొంటోంది. ఇది కేవలం వినియోగం కోసం మాత్రమే కాదు.. ఆ చమురును శుద్ధి చేసి రీసేల్ చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే బలమైన ఆధారం కాదని అర్థమవుతోంది. అందుకే వారు ఇతర దేశాల నుంచి కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. దీన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం. ఇప్పటికే వారు ఈ విషయంలో వైవిధ్యభరిత చర్యలు ప్రారంభించడం మేం చూస్తున్నాం అని గ్రీర్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు 40 బిలియన్ డాలర్లకు పైగా మిగులు ఉంటోంది. మేం వారికి విక్రయించే దానికంటే.. భారత్ మాకు అమ్మేవే ఎక్కువ. అయితే, రష్యా చమురును కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌పై యుద్ధానికి పుతిన్‌కు న్యూదిల్లీ వనరులను అందించినట్లవుతోంది. మాస్కోపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై ఈ స్థాయిలో సుంకాలు విధించాల్సి వచ్చింది. అయితే, టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ఆ దేశం గొప్ప డీల్ చేసుకుంటోందని గ్రీర్ వెల్లడించారు. దీనిని బట్టి మెల్లగా వాస్తవాలను ట్రంప్ బృందం గుర్తిస్తోందని తెలుస్తోంది.

## భారత్‌తో యుద్ధ ప్రమాదం తొలగిపోలేదు

- అలాంటిది వస్తే ఈసారి మాదే పైచేయి
- పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



లాహోర్,అక్టోబర్8అక్షరం న్యూస్:)
ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్బాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు.పాక్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయలేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు.ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. 'భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. పూర్తి సన్నద్ధంగా ఉండండి. దేవుడు వాంఛిస్తే ఆ అవకాశం త్వరలోనే మనకు వస్తుంది అని భారత జవాన్లకు ఆయన పిలుపునిచ్చారు.

## కాలిఫోర్నియాలో దీపవాళి సెలవు

### ప్రకటన చేసిన గవర్నర్

శాన్‌ఫ్రాన్సిస్కో,అక్టోబర్8అక్షరం న్యూస్:
భారత్‌లో జరిగే అతిముఖ్యమైన పండగల్లో దీపావళికి ప్రత్యేకత ఉంది. దీపావళి మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ప్రాచుర్యం పొందింది. అగ్రరాజ్యం అమెరికాలోనూ దీన్ని ఘనంగా నిర్వహిస్తారు. తాజాగా కాలిఫోర్నియా ఈ పండగను అధికారిక సెలవు రోజుగా ప్రకటించింది. కాలిఫోర్నియా గవర్నర్ న్యూసమ్ ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పండగను అమెరికాలో సెలవు రోజుగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దాన్ని కాలిఫోర్నియా స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది. అసెంబ్లీ సభ్యుడు ఆష్ కల్రా ప్రవేశపెట్టిన బిల్లుపై తాను సంతకం చేశానని న్యూసమ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై గతంలో కల్రా మాట్లాడుతూ.. 'కాలిఫోర్నియాలో అత్యధికంగా భారతీయ అమెరికన్లు ఉన్నారు. ఈ పండుగ రోజును అధికారికంగా సెలవుగా ప్రకటిస్తే అది లక్షలాది మంది కాలిఫోర్నియా ప్రజల్లో సంతోషాలు నింపుతుంది. సద్భావన, శాంతి, ఉమ్మడి భావన అనే సందేశాలతో సమాజాన్ని ఈ పండగ ఒకచోట చేర్చుతుంది' అని ఆయన పేర్కొన్నారు. కాగా.. పెన్సిల్వేనియా, న్యూయార్క్‌లు ఇప్పటికే దీపావళికి అధికారికంగా ఇలాంటి గుర్తింపును ఇచ్చాయి. తాజాగా భారతీయ పర్వదినానికి ఈ రకమైన గుర్తింపు ఇచ్చిన మూడో రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. ఈ నిర్ణయంతో ఇక్కడి ఎన్నారైలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాక్ నయవంచక విధానాలు !

**హైదరాబాద్,అక్టోబర్ 8 :**అక్షరం న్యూస్:
ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుంది. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండేది. కానీ ఇప్పుడా విషయం మరచిపోయింది. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్బాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉంది. ఆపరేషన్ సిందూర్ 1.0లో మాదిరిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోంది. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగింది. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుంది. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరింది. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు చాబహార్‌ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్‌కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అందించవచ్చు.
ఈ చర్యల ద్వారా పాకిస్తాన్తన రక్షణ ఒప్పందాలను మెరుగు పరుచుకోవచ్చు. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుంది. భారత్‌తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ చర్యలు ఇరాన్‌కు కూడా ప్రమాదకరమే. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుంది. అమెరికా, పాక్ బంధంపై భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ట్రంప్ ఇప్పుడు భారత్‌ను ఇబ్బంది పెట్టే ఏ చర్యను కూడా వదలడం లేదు. నిజానికి పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించింది. బలూచిస్తాన్‌లో గ్వాదర్ పోర్టును నిర్మించింది. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్ పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కలిసి పస్నీ ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైంది. ఇది భారత్ ఇరాన్‌లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉంది. చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోంది. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదను అమెరికాకు తరలించవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు.
ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్‌వేగా మారుతుంది. సెప్టెంబర్ 8న పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్స్‌తో 500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్‌మెంట్‌ను మిస్సోరీకి చెందిన జా స్ట్రాటజిక్ మెటల్స్‌కి ఎగుమతి చేసింది. అమెరికాను మచ్చిక చేసుకుని భారత్‌పై పగతీర్చుకోవడానికి పాక్ వెనకాడకపోవచ్చు. ఆ దేశ రక్షణమంత్రి, ఆర్మీ చీఫ్‌లు అడపాదడపా చేస్తున్న వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిందే.

# అమెరికా వెళ్లేందుకు జంకు

- ట్రంప్ చర్యలతో చాలామంది వెనకడుగు
- తగ్గిన విద్యార్థి వీసాలా జారీ




వాషింగ్టన్,అక్టోబర్8 అక్షరం న్యూస్:
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విద్యార్థి వీసాలపై విధించిన కఠిన ఆంక్షలతో.. వీసాల తగ్గుదలలో భారతీయ విద్యార్థులే అగ్రస్థానంలో ఉన్నట్లు నివేదిక తెలిపింది. బెదిరింపు విధానాలు, ఆంక్షల మధ్య అమెరికా వెళ్లేందుకు భారీతీయ విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఈయేడు అమెరికా వెళ్లాలనుకున్న వారు తగ్గారు. ఆగస్టులో అమెరికా సుమారు ఐదోవంతు తక్కువ విద్యార్థి వీసాలు జారీ చేసిందని, దీంతో భారతీయ విద్యార్థుల సంఖ్య పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. అమెరికా యూనివర్శిటీల్లో విద్యాసంవత్సర ప్రారంభ నెల అయిన ఆగస్టులో 3,13,138 విద్యార్థి వీసాలను జారీ చేసింది. ఇది 2024 ఆగస్టుతో పోలిస్తే 19.1శాతం తగ్గినట్లు వెల్లడించింది. గతేడాది అమెరికాకు వెళ్లిన విద్యార్థుల్లో భారతీయ విద్యార్థులు అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది కన్నా 44.5శాతం తక్కువ విద్యార్థి వీసాలు జారీ అయ్యాయి. అదే సమయంలో చైనా విద్యార్థులకు 84,647 వీసాలను జారీ చేసింది. ఇది భారతీయ విద్యార్థులకు జారీ చేసిన వీసా సంఖ్య కన్నా రెట్టింపు కంటే ఎక్కుగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అయితే ఈనివేదిక అమెరికాలో విధ్యనభ్యసిస్తున్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను ప్రతిబింబించదు. వీరిలో చాలా మది గతంలో జారీ చేసిన వీసాలపైనే నివసిస్తున్నారు. తాజా గణాంకాలు అనేక ముస్లిం దేశాల నుండి విద్యార్థి వీసాలలో గణనీయ మైన తగ్గుదల నమోదైనట్లు నివేదిక తెలిపింది. ఇరాన్ నుండి ప్రవేశాలు 86శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ట్రంప్ శరణార్థులు, వీసాల జారీపై ఆంక్షలు విధించారు. జూన్‌లో విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో విద్యార్థి వీసాల ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించాలని రాయబార కార్యాలయాలకు
ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఐటి నిపుణుల కోసం జారీ చేసే హెచ్1బి వీసాల రుసుమును కూడా ట్రంప్ భారీగా పెంచారు. ఈ క్రమంలో అమెఇరాకా అంత సులువు కాదన్న భావనలో భారతీయ విద్యార్థులు ఉన్నారు.

# వ్యాపార సంస్థలపై రెండోరోజూ ఐటి దాడులు

**వ్యాపార వర్గాల్లో కలకలం రేపుతున్న చర్య**

**జిఎస్టీ, ఐటి ఎగవేతలపై అధికారుల ఆరా**




విజయవాడ,అక్టోబర్8అక్షరం న్యూస్:
వ్యాపార సంస్థలపై ఆదాయపుపన్నుశాఖ అధికారుల దాడులు వ్యాపార వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. గుంటూరు నగరంలోని కందిపప్పు కమీషన్ ఏజెంట్ వెంకటేశ్వరరావు నివాసంలో ఆదాయ పన్నుశాఖ అధికారుల తనిఖీలు రెండో రోజూ కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో కందిపప్పు సరఫరా కాంట్రాక్టు పొందిన వెంకటేశ్వరరావు.. ఆదాయపన్ను చెల్లించలేదు. 30 ఏళ్లుగా కమీషన్ వ్యాపారంతోపాటు రియల్ ఎస్టేట్, బంగారం వ్యాపారం చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ దుకాణంలో ఐటీ సోదాలు నిర్వహించగా.. గుంటూరు, విశాఖపట్నంలోని కమీషన్ ఏజెంట్లకు పెద్ద మొత్తాల్లో బంగారు బిస్కెట్లు అమ్మినట్లు తేలింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విజయవాడలోని ఐటీ దర్యాప్తు విభాగం ఆధ్వర్యంలో 30 బృందాలుగా ఏర్పడి గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం, వినుకొండ ప్రాంతాల్లోని దాల్ మిల్లు వ్యాపారుల ఇళ్లు, వ్యాపార ప్రాంతాల్లో సోదాలు చేస్తున్నారు. గుంటూరు దర్గారోడ్డులోని ఓ బహుళ అంతస్తుల సముదాయంలోని వెంకటేశ్వరరావు ఫ్లాట్‌లో బుధవారం సోదాలు కొనసాగించారు. గుంటూరులోని కమీషన్ ఏజెంట్ సంస్థపై నిర్వహించిన తనిఖీల్లో కీలక సమాచారం లభ్యమైంది. కందిపప్పు, పచ్చిపప్పు వ్యాపారంతోపాటు రూ.కోటి, రూ.2 కోట్ల విలువైన చిట్టీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇంత పెద్ద మొత్తాల్లో చిట్టీలు వేసేవారి పేర్లు, వివరాల్ని అధికారులు సేకరిస్తున్నారు. వెంకటేశ్వరరావు నుంచి సరకులు కొనుగోలు చేసిన ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్టాల్లోని మిల్లర్ల వివరాల్ని అధికారులు పరిశీలిస్తున్నారు. త్వరలోనే ఆ మిల్లుల ఖాతా పుస్తకాల్ని తనిఖీ చేయనున్నారు. అలాగే వైజాగ్‌లోని కమీషన్ ఏజెంట్ ఇంట్లోనూ తనిఖీలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎంతమందికి సరకులు సరఫరా చేశారు.. ఏమేరకు లెక్కల్లో చూపారనే అంశాలను ఐటీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కమీషన్ ఏజెంట్లు బ్యాంకుల్లో జరిపిన వ్యాపార లావాదేవీల వివరాలు, లాకర్లలో భద్రపరచిన బంగారం, ఆస్తుల వివరాల్ని సేకరించారు. వీరికి బినామీలుగా ఉన్నవారి వివరాల్ని సైతం రాబట్టారు. తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైజాగ్‌లోని కమీషన్ ఏజెంట్ నాలుగు అంతస్తుల భవనంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తూ రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు విలువ చేసే ఖరీదైన శుభలేఖల్ని ముద్రిస్తున్నట్లు గుర్తించారు. సదరు వ్యాపారి బంగారం, వెండి, ఎలక్ట్రానిక్ వస్తువులు, సిమెంటు, ఫర్నీచర్ వ్యాపారాలు చేస్తున్నారు. ప్రభుత్వ కాంట్రాక్టులు చేసే వారికి పెట్టుబడులు పెడుతున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఆయా వ్యాపారాల్లో జరిపిన లావాదేవీలకు ఏమేరకు జీఎస్టీ చెల్లించారు..? ఐటీ రిటర్న్‌ల వివరాల్ని అధికారులు సేకరిస్తున్నారు.

## మాస్ జాతర నుంచి మరో పాట

**ఓటేటోలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ**




రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగ వరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.




# కాంతారా ఎఫెక్ట్ కోసం చాలా కష్టపడ్డాం..

## సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్




ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్1. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ కథ, కథనాలతోనే కాకుండా, విజువల్స్ పరంగానూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా టైగర్ సీక్వెన్స్, యాక్షన్ సన్నివేశాలు, రథంపై యుద్ధం, సహజమైన అడవుల్లో తీర్చిదిద్దిన సన్నివేశాలు సినిమాకు ఫ్రెష్‌లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ విజువల్ వండర్ వెనక రిషబ్‌శెట్టి విజన్‌తో పాటు, సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్ విజన్ కూడా ఉంది. తాజాగా ఈ సినిమా మేకింగ్ వెనక ఉన్న ఆసక్తికర విషయాలను అరవింద్ పంచుకున్నారు. కాంతార: చాప్టర్1' 95 శాతం చిత్రీకరణ కర్ణాటకలోని కుందాపురలోనే తీశాం. దాదాపు రెండేళ్ల పాటు చిత్రబృందం అంతా అక్కడే ఉంది. షూటింగ్ జరిగినన్ని రోజులు ఒత్తిడి, నిద్ర లేని రాత్రులు గడిపాం. కానీ, సవాళ్లు స్వీకరించినప్పుడే అసలైన ప్రతిభ బయటపడుతుంది. రోజూ నేను లైట్లతో ప్రయోగాలను చేసేవాడిని. దర్శకుడు అనుకున్నట్లు సీన్ వచ్చేవరకూ ఏ విషయంలోనూ అస్సలు వెనక్కి తగ్గేవాళ్లం కాదు. అటవీ ప్రాంతంలో సరైన లైటింగ్ ఎఫెక్ట్ రావడానికి ఒక్కోసారి వారాల సమయం పట్టేదన్నారు. ఈ మూవీలో ప్రేక్షకులను విశేషంగా అలరించింది

టైగర్ సీక్వెన్స్. ముఖ్యంగా పిల్లాడి చుట్టూ పులి తిరుగుతుంటే తెరపై ఆ సన్నివేశాన్ని చూసే ప్రేక్షకుడి ఒళ్లు గగుర్పొడిచింది. 'పులికి సంబంధించిన అన్ని సన్నివేశాలను షూటింగ్ మొదలుపెట్టిన సంవత్సరంలోనే తీసేశాం. నిజంగా పులి నడుచుకుంటూ వస్తే, ఎక్కడెక్కడ నీడ పడుతుంది? బిడ్డ చుట్టూ ఉన్న ఆకులు, ఆ వాతావరణం ఎలా కనపడాలి? ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఆ సీన్‌ను తీశాం. రిషబ్‌లో ఉత్సాహం అనంతం. అతడు నటిస్తుంటే, మొత్తం సెట్ దాన్ని ఫీలయ్యేది. ముఖ్యంగా గులిగా కనిపించే ఎమోషనల్ సీన్స్ ఒకట్రెండు టేక్స్‌లోనే ఓకే చేయాలి. లేకపోతే, అన్నిసార్లు ఆ స్థాయి భావోద్వేగాలు రావని అన్నారు. యువరాణి కనకవతి గుర్రంపై వచ్చే సన్నివేశం తెరకెక్కించడం మాకు కాస్త కష్టమనిపించింది. ఆ లొకేషన్ అడవిలో చాలా దూరం. కొత్తపుర నుంచి దాదాపు గంటన్నర పాటు ప్రయాణం చేయాల్సివచ్చేది. మరో అరగంట నడుచుకుంటూ వెళ్లాలి. ఆ తర్వాత 45 నిమిషాల పాటు ఒక కొండను ఎక్కి దిగాల్సి వచ్చేది. కేవలం మూడు నిమిషాల నిడివి గల సీన్‌కు నాలుగు రోజులు షూట్ చేశాం. ఇక వాతావరణం కూడా చాలాసార్లు ఇబ్బందిపెట్టేది. ఈ విషయంలో ప్రొడక్షన్ టీమ్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. వర్షం మొదలైన నిమిషాల్లోనే అంతా క్లియర్ చేసేవాళ్లు. ఒకసారి భారీ వర్షం కారణంగా మేము నిర్మించిన బ్రిడ్జ్ కూడా కొట్టుకుపోయింది. దీంతో వారం పాటు అడవిలోనే ఉండాల్సివచ్చింది. ఇలా మొత్తం 200 రోజులు షూటింగ్ చేశాం అని అరవింద్ కశ్యప్ చెప్పుకొచ్చారు.

# ఓటిటిలోకి వార్-2 ఎంటర్



బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎ÷-లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



## లోక సినిమాతో హిట్ సాధించిన కళ్యాణి

లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు ఉ।నితి। కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది.

# జడేజా, సిరాజ్ అత్యుత్తమ ర్యాంకులు

**అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్టు ర్యాంకింగ్స్ రిలీజ్**

టీమ్‌ఇండియా స్టార్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా, పేసర్ మహ్మద్ సిరాజ్ క్రికెట్ రాంకింగ్స్? (%ఝఅనెఆఅస్త్రం%) లో కెరీర్? బెస్ట్ పొజిషన్ సాధించారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా రిలీజ్ చేసిన టెస్టు ర్యాంకింగ్స్?లో జడేజా, సిరాజ్ అత్యుత్తమ ర్యాంకులు సంపాదించారు. జడేజా రీసెంట్?గా వెస్టిండీస్?పై తొలి ఇన్నింగ్స్?లో సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్?లో జడ్డూ 104 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఫలితంగా తాజా ర్యాంకింగ్స్?లో ఆరు స్థానాలు ఎగబాకి కెరీర్?లో ఆల్?టైమ్ బెస్ట్ పొజిషన్?కు చేరుకున్నాడు. ప్రస్తుతం జడ్డూ 644 రేటింగ్స్?తో 25వ స్థానంలో కొనసాగుతున్నాడు. జడేజాకు టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్?లో ఇదే అత్యుత్తమ ర్యాంక్.మరోవైపు, కొంతకాలంగా టెస్టుల్లో నిలకడగా రాణిస్తున్న సిరాజ్ విండీస్?తో తొలి మ్యాచ్?లోనూ రెండు ఇన్నింగ్స్?ల్లో 7 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దీంతో సిరాజ్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. అతడు ప్రస్తుతం 718 రేటింగ్స్?తో 12వ స్థానానికి చేరుకున్నాడు. కాగా, సిరీజ్ కెరీర్?లో ఇదే అత్యుత్తమ పొజిషన్ కావడం విశేషం. కాగా, బ్యాటింగ్ విభాగంలో ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్?లో ఉన్నాడు. ఆ తర్వాత పొజిషన్?లో కూడా ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ కొనసాగుతున్నాడు. టీమ్‌ఇండియా బ్యాటర్ యశస్వీ జైస్వాల్ తాజా ర్యాంకింగ్స్?లో రెండు స్థానాలు దిగజారాడు. ప్రస్తుతం అతడు 7వ (779 రేటింగ్స్) స్థానంలో ఉండగా, రిషభ్ పంత్ (761 రేటింగ్స్) ఎనిమిదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్?మన్ గిల్ ప్రస్తుతం 722 రేటింగ్స్?తో 13వ స్థానంలో ఉన్నాడు. ఇక బౌలింగ్ విభాగంలో టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్?లోనే కొనసాగుతున్నాడు. అతడు 885 రేటింగ్స్?తో అగ్రస్థానంలో ఉండగా, కగిసో రబాడ 851 రేటింగ్స్?తో రెండో ప్లేస్?లో ఉన్నాడు. టీమ్‌ఇండియా నుంచి టాప్ 10 లో బుమ్రా తప్పా ఇంకో బౌలర్ లేడు. టాప్ 20లో బుమ్రా సహా సిరాజ్ (12), రవీంద్ర జడేజా (669 రేటింగ్స్) 17వ స్థానంలో ఉన్నాడు. ఆల్?రౌండర్ల విభాగంలో రవీంద్ర జడేజానే టాప్?లో కొనసాగుతున్నాడు. జడ్డూ 430 రేటింగ్స్?తో అగ్రస్థానంలో ఉన్నాడు. బంగ్లాదేశ్ ప్లేయర్ మెహెదీ హసన్ మిరాజ్ 305 రేటింగ్స్?తో రెండో ప్లేస్?లో ఉన్నాడు. స్పిన్నర్ వాషింగ్టర్ సుందర్ మాత్రం నాలుగు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు.

## కమిన్స్, హెడ్ రూ.58 కోట్ల డీల్ తిరస్కరణ

ప్రపంచ క్రికెట్‌లో దేశాల సరిహద్దులు చెరిపేసి అందరినీ ఒకతాటిపైకి తీసుకువచ్చిన టోర్నీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్). క్రికెట్ ప్రియులను ఉర్రూతలూగించే ఐపీఎల్‌లో పూటకో పరిణామం చోటుచేసుకుంటోంది. ఏడాదికోసారి జరిగే ఐపీఎల్‌లో మార్పులు చేర్పులు జరుగుతుంటాయి. తాజాగా ఆస్ట్రేలియా దిగ్గజాలు ట్రావిస్ హెడ్, పాట్ కమిన్స్‌కు ఓ భారీ డీల్ వచ్చిందని తెలుస్తోంది. అయితే ఆ డీల్‌ను నిర్ద్వందంగా తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. ఐపీఎల్‌లో ఓ ఫ్రాంచైజీ ఆ డీల్ ఇచ్చినట్లు.. అయితే ఆ డీల్‌ను తిరస్కరించడం సంచలనం రేపుతోంది. ఆ డీల్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ సహ యజమాని కావ్య మారన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఆస్ట్రేలియా స్టార్ ఆటగాళు ట్రావిస్ హెడ్, పాట్ కమిన్స్ దేశానికి అద్భుతంగా సేవలు అందిస్తూనే అక్కడి లీగ్ మ్యాచ్‌లు కూడా ఆడుతున్నారు. వాటితోపాటు మన దేశానికి చెందిన ఐపీఎల్‌లో చెరగని ముద్ర వేస్తున్నారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు వారిద్దరూ ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కమిన్స్ కెప్టెన్‌గా ట్రావిస్ హెడ్ బ్యాట్స్‌మన్‌గా అదరగొడుతున్నారు. అయితే పూర్తిగా తమకే సమయం కేటాయించాలని.. ఇతర లీగ్ మ్యాచ్‌లు ఆడరాదని ఐపీఎల్‌కు చెందిన ఓ ఫ్రాంచైజ్ డీల్ ఇచ్చిందని వార్తలు వస్తున్నాయి. ప్రపంచకప్, టెస్టు చాంపియన్ విజేతలు హెడ్, కమిన్స్ అమెరికాకు చెందిన లీగ్ క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హెడ్ వాషింగ్టన్ ఫ్రీడమ్, కమిన్స్ సాన్‌ఫ్రాన్సిస్కో యూనికర్న్ తరఫున ఆడుతున్నాడు. దీంతోపాటు ఆస్ట్రేలియాకు చెందిన బిగ్ బాష్ లీగ్‌కు వారిద్దరూ ఆడుతున్నారు. వీటితోపాటు ఐపీఎల్‌కు కూడా హెడ్, కమిన్స్ ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఎస్ఏ20, ఐఎల్‌టీ20 వంటి లీగ్‌లలో ఆడుతున్నారు. అటు ఆస్ట్రేలియా దేశానికి ఆడుతూ.. ఇటు ఇతర లీగ్ మ్యాచ్‌లు ఆడుతుండడంతో హెడ్, కమిన్స్‌పై ఒత్తిడి పెరుగుతోందని ఐపీఎల్‌లోని ఓ ఫ్రాంచైజీ భావించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వారిద్దరినీ ఇతర లీగ్ మ్యాచ్‌ల నుంచి వైదొలగాలని కోరుతూ ఓ డీల్ ఇచ్చినట్లు సమాచారం. హెడ్, కమిన్స్‌కు ఐపీఎల్‌లోని ఓ ఫ్రాంచైజీ రూ. 58 కోట్ల భారీ డీల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఇతర లీగ్‌ల నుంచి వైదొలిగి పూర్తిగా తమ సొంత దేశం ఆస్ట్రేలియాతోపాటు ఐపీఎల్‌కు సమయం కేటాయించాలని ప్రతిపాదించినట్లు చర్చ జరుగుతోంది. అయితే ఈ డీల్‌ను ట్రావిస్ హెడ్, పాట్ కమిన్స్ తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇంత భారీ డీల్‌ను తిరస్కరించి వారు అన్నింట్లో ఆడేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే ఆ డీల్ ఇచ్చింది కావ్య మారన్ అని తెలుస్తోంది. కావ్య మారన్‌కే వారు షాకిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఐపీఎల్‌లో ట్రోఫీ గెలవడానికి సదరు ఐపీఎల్ ఫ్రాంచైజీ వారిద్దరికీ ఆ డీల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మరి వాస్తవమేమిటనేది ఎప్పుడో అప్పుడో బయటకు రానుంది.

## కాంతారా మూవీ అద్భుతంగా ఉంది

**కేంద్రమంత్రి కుమారస్వామి కితాబు**



కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 సినిమా చూసిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రశంసల జల్లు కురిపించారు. కాంతార చిత్రాన్ని తన సతీమణి అనిత కుమారస్వామి తో కలిసి న్యూఢిల్లీలో వీక్షించిన కుమారస్వామి.. సినిమా చూసిన అనంతరం ఆయన తన సంతోషాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంతార: చాప్టర్ 1 చిత్రాన్ని అద్భుత కళాఖండంగా అభివర్ణించారు. కాంతార అనేది కన్నడ అస్థిత్వాన్ని గొప్పగా అద్భుతంగా ఆవిష్కరించిన వేడుక. ఇది మన సాంస్కృతిక సారాన్ని హృదయాన్ని హత్తుకునే విధంగా, అత్యంత వాస్తవికంగా చిత్రీకరించింది. ఈ సినిమా తనను విపరీతంగా ఆకట్టుకుందని తెలిపాడు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు రిషబ్ శెట్టితో పాటు చిత్ర బృందానికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపాడు. 2022లో సంచలనం సృష్టించిన 'కాంతార' చిత్రానికి ఇది ప్రీక్వెల్‌గా వచ్చింది. 8వ శతాబ్దంలో కదంబుల రాజ్యం కాలంలో జరిగే ఈ కథలో 'కాంతార' గిరిజన తెగ వారి భూమిని ఈశ్వరుడి పూదోటను అక్కడి దైవిక రహస్యాలను కాపాడడం చుట్టూ తిరుగుతుంది. ఈ చిత్రంలో రిషబ్ శెట్టితో పాటు రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా అక్టోబర్ 2న థియేటర్లలో విడుదలై అన్ని భాషల్లో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది.

## మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.

## కోహ్లీలా రోహిత్ నిలకడగా ఆడలేదు

**మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్**

ఆస్ట్రేలియా పర్యటనకు ముందు భారత సెలెక్టర్లను మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ హెచ్చరించాడు. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌తోనే రోహిత్ శర్మ ఫామ్‌పై ఓ అభిప్రాయానికి రావడం సరికాదన్నాడు. విరాట్ కోహ్లీ తరహాలోనే రోహిత్ శర్మ ఎప్పుడూ నిలకడగా రాణించలేదన్నాడు. కానీ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడని గుర్తు చేశాడు.టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి జరిగే మూడు వన్డేల సిరీస్‌తో ఈ ఇద్దరూ స్టార్లు టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వనున్నారు. టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మ తప్పించి శుభ్‌మన్ గిల్‌ను కొత్త సారథిగా నియమించారు.దాంతో మెరుగైన ప్రదర్శన చేస్తేనే జట్టులో కొనసాగుతారని కోహ్లీ, రోహిత్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు.

# నా దేశం కోసం ఆడటం నాకు చాలా గర్వంగా ఉంది

- **నేను జట్టు కోసం ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేస్తా**
- **టీమిండియా క్రికెటర్ సంజు శాంసన్ వెల్లడి**

భారత స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్ మాన్ సంజు సామ్సన్ టీ20 ఫార్మాట్‌లో ఓపెనింగ్ బ్యాట్స్ మాన్ గా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. మరీ ముఖ్యంగా ఐపీఎల్ వంటి మ్యాచ్‌లలో అతడి పేరు మారుమోగిపోయింది. అతడు టీ20 ఫార్మాట్‌లో నిలకడైన ఓపెనర్‌గా ఆడుతూ పరుగులు సాధించాడు. అయినప్పటికీ ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అతని బ్యాటింగ్ ఆర్డర్‌ను ఛేంజ్ చేశారు. దీంతో ఇటీవల జరిగిన ఆసియా కప్ 2025 లో సామ్సన్ 5వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. ఇప్పుడు సంజు తన బ్యాటింగ్ ఆర్డర్ గురించి ఆశ్చర్యకరమైన ప్రకటన చేశాడు. అతడి ప్రకటన అందరినీ షాక్ కు గురిచేసింది. భారత్ త్వరలో ఆస్ట్రేలియాతో వండే, టీ20 సిరీస్‌లు ఆడబోతుంది. ఇందులో భాగంగా ఓపెనర్ శుభ్‌మాన్ గిల్ టీ20 జట్టులోకి తిరిగి రావడంతో.. సంజు సామ్సన్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చారు. మరోవైపు అభిషేక్ శర్మ స్థానం ఇప్పటికే ఖాయంగా అనిపించింది. ఇక ఇటీవల ఆసియా కప్ 2025 సమయంలో సంజు 5వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఈ సందర్భంగా సంజు తాజాగా సీట్ అవార్డుల కార్యక్రమంలో తన బ్యాటింగ్ ఆర్డర్ గురించి మాట్లాడాడు. సామ్సన్ ఇలా అన్నాడు.. "నా దేశం కోసం ఆడటం నాకు చాలా గర్వంగా ఉంది. వారు నన్ను 9వ స్థానంలో బ్యాటింగ్ చేయమని అడిగినా నేను జట్టు కోసం అలా చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. దీంతో అతడి ప్రకటన అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇంకా అతడు మాట్లాడుతూ.. రోహిత్ శర్మకు కృతజ్ఞతలు తెలిపాడు. సంజు సామ్సన్‌తో పాటు



మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, కొత్త వన్డే వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. 2024 ప్రపంచ కప్ విజయం గురించి అడిగినప్పుడు సంజు మాట్లాడుతూ.. "విజయానికి ఫార్ములాను కనుగొనడానికి 16 సంవత్సరాలు పట్టింది. రోహిత్ భాయ్ కి ధన్యవాదాలు." అని తెలిపాడు. ఇదిలా ఉంటే ఆసియా కప్ 2025లో సంజు సామ్సన్ కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. కష్ట సమయాల్లో మరీ ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో తిలక్ వర్మకు మంచి భాగస్వామ్యాన్ని ఇచ్చాడు. సంజు ఇప్పుడు ఆస్ట్రేలియాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆడబోతున్నాడు. వెస్టిండీస్, బార్బడోస్ వేదికగా 2024 టీ20 వరల్డ్?కప్ ఫైనల్?లో సౌతాఫ్రికాపై భారత చిరస్మరణీయ విజయం సాధించి ఛాంపియన్?గా నిలిచిన ఆ సందర్భాన్ని టీమ్ఇండియా ప్రతీ అభిమాని గుర్తుపెట్టుకుంటాడు. ఆ టోర్నీలో రోహిత్ శర్మ సారథ్యంలో టీమ్ఇండియా ఒక్క ఓటమి లేకుండా ఛాంపియన్?గా నిలిచింది. ఈ క్రమంలో శాంసన్ అప్పటి కెప్టెన్ రోహిత్?పై ప్రశంసలు కురిపించాడు. అతడు జట్టును నడిపించిన విధానం అద్భుతంగా ఉందని కొనియాయాడు. అతడి గేమ్ అప్రోచింగ్, ప్లేయర్లపై ఉంచుకున్న నమ్మకమే జట్టును ఏకం చేశాయని అన్నాడు. "సక్సెస్ ఫార్ములా తెలుసుకోవడానికి 16 ఏళ్లు పట్టింది. ఈ క్రెడిట్ రోహిత్ భాయ్?దే. థాంక్స్ రోహిత్ భాయ్" అని వరల్డ్?కప్ విజయాన్ని ఉద్దేశించి హిట్?మ్యాన్?పై శాంసన్ ప్రశంసలు కురిపించాడు. దీంతో అక్కడున్న వాళ్ల చప్పట్లతో ఆడిటోరియం మార్మోగిపోయింది. 2007లో టీ20 వరల్డ్?కప్? విజేతగా నిలిచిన టీమ్ఇండియా ఆ తర్వాత పలుమార్లు సెమీ ఫైనల్, ఫైనల్ వరకు వచ్చినా టైటిల్ నెగ్గలేకపోయింది. గతేడాది రోహిత్ కెప్టెన్సీలో సమష్టిగా రాణించిన జట్టు విశ్వవిజేతగా నిలిచింది.టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం జీవితంలో వచ్చిన గొప్ప అవకాశం అని శాంసన్ అన్నాడు. భారత్ జెర్సీ ధరించిన ప్రతిసారీ గర్వంగా ఫీల్ అవుతానని చెప్పాడు. అలాగే అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేసి పదేళ్లు అవుతున్నా, 40 మ్యాచ్?ల్లోనే ఆడానంటూ సరదాగా మాట్లాడాడు. "ఇంటర్నేషనల్ క్రికెట్?లో రీసెంట్?గా 10ఏళ్లు పూర్తి చేసుకున్నా. కానీ 40 మ్యాచ్?ల్లోనే ఆడాను కావొచ్చు. అయితే ఈ నెంబర్లు ముఖ్యం కాదు. కానీ సవాళ్లను అధిగమించి ఇప్పుడు ఈ స్థాయికి వచ్చినందుకు గర్వపడుతున్నా" అని శాంసన్ పేర్కొన్నాడు.

# 2027 వరల్డ్ కప్ ఆడటమే నా లక్ష్యం

### హిట్ మ్యాన్ రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు

ఆస్ట్రేలియా వన్డే సీరీస్ కు ఫిట్ నెస్ నిరూపించుకున్నాడు రోహిత్ శర్మ. కఠినమైన టెస్ట్ ను పాస్ అయ్యాడు. దానికి ముందు కూడా సీనియర్ క్రికెటర్లు ఇద్దరూ భారత జట్టులో ఉంటారా లేదా అనుమానాలు చెలరేగాయి. అయితే ఏ సందర్భంలోనూ రోహిత్ శర్మ స్పందించాలేదు. ఆస్ట్రేలియా టూర్ కు వన్డే జట్టును ప్రకటించిన తర్వాత కూడా హిట్ మ్యాన్ ఏమీ మాట్లాడలేదు. కానీ నిన్న జరిగిన సియట్ అవార్డు ల ఫంక్షన్ లో రోహిత్ శర్మ మొట్టమొదటి సారిగా ఈ విషయంపై స్పందించాడు. తనకు అన్నింటి కంటే క్రికెట్ ఆడడం ముఖ్యమని చెప్పాడు. వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకు జట్టులో కొనసాగడమే లక్ష్యమని మరోసారి గట్టిగా తెలిపాడు. సీనియర్ క్రికెటర్ గా జట్టుతో కలిపి మంచి ఫలితాలను అందించడంపైనే దబుష్టి పెడతానని అన్నాడు. ఆస్ట్రేలియా జట్టుతో ఢీకొనడాన్ని తానెప్పుడూ ఆస్వాదిస్తానని రోహిత్ చెప్పుకొచ్చాడు. ఆ జట్టుతో క్రికెట్ ఆడడం సవాల్ తో కూడుకున్నది..అక్కడ ప్రజలు కూడా ఆటను ఇష్టపడతారు. టీమ్ ఇండియా, ఆస్ట్రేలియాల మ్యాచ్ జరుగుతుందంటే...అది వేరే లెవల్ ఉంటుంది ఎప్పుడూ. కాబట్టి తమ జట్టు ఏం చేయాలో, తాను ఎలా ఆడాలో ప్రణాళికలు వేసుకుంటున్నానని రోహిత్ చెప్పాడు. కెప్టెన్సీ అనేది తనకు అంత ఇంపార్టెంట్ కాదని ఇండైరెక్ట్ గా తెలిపాడు. టెస్ట్, టీ20 లకు గుడ్ బై చెప్పినా వన్డేల్లో కొనసాగి..తదుపరి వరల్డ్ కప్ ను కొట్టడమే లక్ష్యమని మరోసారి చాలా బలంగా తెలిపాడు హిట్ మ్యాన్.మరోవైపు రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించడంపై బీసీసీఐ కూడా క్లారిటీ ఇచ్చింది. అన్ని ఫార్మాట్లలోనూ ఒకడే కెప్టెన్ ఉండాలన్న ఉద్దేశంతోనే శుభ్ మన్ గిల్ ను కెప్టెన్ గా ఉంచామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నారు. దాంతో పాటూ 2027 వరల్డ్ కప్ ను దృష్టిలో ఉంచుకుని కూడా తాము గిల్ కు అవకాశం ఇచ్చామని చెప్పారు. ఇప్పటి నుంచి అతను కెప్టెన్సీ చేస్తే అప్పటికీ అనుభవం వస్తుందని తెలిపారు. వరల్డ్ కప్ ఆడడానికి రెండు ఏళ్ళు ఉన్నట్టు కనిపిస్తున్నా మధ్యలో భారత జట్టు వన్డేలు ఆడేది ఎక్కువగా లేదని అగార్కర్ స్పష్టం చేశారు. మూడు ఫార్మాట్లకు ముగ్గురు వేర్వేరు కెప్టెన్లను కలిగి ఉంటే చాలా కష్టం. సెలెక్టర్ల పరంగానే కాదు.. కోచ్‌కి కూడా ఇదికష్టమేనని వివరించారు. ముగ్గురు వేర్వేరు వ్యక్తులతో ప్రణాళికలు వేయడం ఎప్పుడూ సులభం కాదని అజిత్ అగార్కర్ తెలిపారు.



# సెమీ ఫైనల్ రేసులో ఇంగ్లాండ్, భారత్

మహిళల ప్రపంచ కప్ 2025 పాయింట్స్ టేబుల్‌లో రోజురోజుకూ ఉత్కంఠ పెరుగుతోంది. ఇప్పటివరకు అన్ని జట్లు తమ తొలి రెండు మ్యాచ్‌లు ఆడాయి. ఈ పరిస్థితుల్లో రెండు మ్యాచ్‌లూ గెలిచిన ఇంగ్లాండ్, భారత్ మాత్రమే ప్రస్తుతం సెమీ-ఫైనల్ రేసులో ముందున్నాయి. అయితే, మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా ఇంగ్లాండ్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ముఖ్యంగా పాకిస్తాన్, న్యూజిలాండ్ వంటి జట్లు తమ తదుపరి మ్యాచ్‌లలో ఓడిపోతే, సెమీ-ఫైనల్‌కు చేరుకోవడం చాలా కష్టమవుతుంది. పాయింట్స్ టేబుల్ ప్రకారం, ఇంగ్లాండ్ ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లలో గెలిచి 4 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు నెట్ రన్ రేట్ (o1.757) బలంగా ఉంది. భారత మహిళల జట్టు కూడా ఆడిన రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి 4 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది. భారత్ నెట్ రన్ రేట్ (o1.515) ఇంగ్లాండ్ కంటే కొంచెం తక్కువగా ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా ఒక మ్యాచ్ గెలిచి, మరొకటి వర్షం కారణంగా రద్దు కావడంతో 3 పాయింట్లతో మూడవ స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా నెట్ రన్ రేట్ (o1.780) అత్యధికంగా ఉన్నా, ఒక మ్యాచ్ రద్దు కావడం ప్రభావం చూపింది. తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 7 వికెట్ల తేడాతో ఓడిపోయిన పాకిస్తాన్ జట్టు, పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు (ఎనిమిదో) స్థానంలో ఉంది. పాకిస్తాన్‌తో పాటు న్యూజిలాండ్ కూడా ఇంకా ఖాతా తెరవలేదు. మరోవైపు, బంగ్లాదేశ్ జట్టు ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉంది. శ్రీలంక, న్యూజిలాండ్ వరుసగా ఆరు, ఏడు స్థానాల్లో ఉన్నాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 30న ప్రారంభమై నవంబర్ 2 వరకు జరుగుతుంది. భారత జట్టు ఇప్పటివరకు ఒక్కసారి కూడా ప్రపంచ కప్ ట్రోఫీని గెలవలేదు. అయితే గతంలో రెండుసార్లు (2005, 2017) ఫైనల్‌కు చేరుకుంది.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609